E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 23-8-2025 (వారం) శనివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com

## తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా



తరువాయి 2లో

- నివేదిక కాపీని అధికారిక వెబ్‌సైట్‌లో పెడితే తీసేయండి
- కమిషన్ 8బీ, 8సీ కింద నోటీసులు ఇవ్వకపోవడం సరికాదు
- అన్ని అంశాలపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయండి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన ధర్మాసనం
- రిపోర్టును మీడియాకు వెల్లడించడాన్ని తప్పుబట్టిన హైకోర్టు
- పిటిషనర్లకు 'ముందస్తు చర్యలు' భావన అవసరం లేదని స్పష్టీకరణ
- కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై విచారణ వాయిదా
- కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో పెడతామని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి
- సర్కార్ హామీ నేపథ్యంలో నివేదికపై స్టే లేదా రద్దు ఆదేశాలు అవసరం లేదన్న హైకోర్టు

ఈ కబురు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, చర్చించిన తర్వాతే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దీంతో కమిషన్ నివేదికపై స్టే ఇస్తూ, రద్దు చేస్తూ ఆదేశాలు అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. నివేదికపై అసెంబ్లీలో చర్చించాలని మంత్రి మండలి నిర్ణయించినప్పుడు.. అంతకుముందే మీడియాకు వివరాలు వెల్లడించడాన్ని తప్పుబట్టింది. పిటిషనర్లు ఆరోపిస్తున్నట్లు ఒకవేళ నివేదికను అధికారిక వెబ్‌సైట్ లో పెడితే వెంటనే తీసివేయాలని ఆదేశించింది. కమిషన్ 8బీ, 8సీ కింద నోటీసులు జారీ చేయకుండా పిటిషనర్లను నిందితులుగా చూపడం సరికాదని పేర్కొంది. పిటిషనర్లు లేవనెత్తిన అన్ని అంశాలపై పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ తదుపరి వారంలోగా సమాధాన కౌంటర్ వేయాలని పిటిషనర్లకు స్పష్టం చేసింది.తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, అమలు చేయకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు.వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు న్యాయవాదులు ఆర్యమ సుందరం, దామ శేషాద్రినాయుడు, ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి, కమిషన్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. అనంతరం ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**మీడియా భేటీ వెనుక దురుద్దేశం ఉందన్న పిటిషనర్లు**

'కాళేశ్వరం ప్రాజెక్టుపై 2024, మార్చి 14న విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 6 జారీ చేసింది. పిటిషనర్లు సహా పలువుర్ని కమిషన్ విచారించింది. ఈ ఏడాది జూలై 31న సర్కార్‌కు నివేదిక సమర్పించింది. అయితే కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952లోని సెక్షన్ 8బీ, 8సీ ప్రకారం తమ నోటీసులు జారీ చేయలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. నివేదికలోని అంశాలు తమ ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయని, ఈ నెల 4న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చెప్పడంతో తమ పరువుకు భంగం వాటిల్లిందని పేర్కొన్నారు.

## జైలు నుంచి పాలన కుదరదు



- వారు జైల్లో ఉన్నా ప్రభుత్వంలో కొనసాగుతున్నారు
- నాయకులే ఇలా ఉంటే.. అవినీతిపై పోరాడేదెలా?
- కాంగ్రెస్ పాలనలో అవినీతిపై పెద్ద చిట్టానే ఉంది
- బిహార్‌లో ఆర్జేడీ పాలన 'లాంతరు యుగం'
- బెంగాల్ అభివృద్ధికి తృణమూలే అడ్డంకి: మోదీ

తరువాయి 2లో

## సుదర్శన్‌రెడ్డి నక్సల్స్ మద్దతుదారు



- అందుకే సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పునిచ్చారు
- ఆ తీర్పు రాకపోతే ఐదేళ్ల కిందే నక్సలిజం అంతమయ్యేది
- వామపక్షాల ఒత్తిడితోనే ఆయనను కాంగ్రెస్.. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టింది
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్ర ఆరోపణలు
- నైతిక విలువల కోసమే పీఎం, సీఎం 'పదవీచ్యుతి' బిల్లులు తీసుకొచ్చామని వెల్లడి

తరువాయి2లో


# తెలంగాణ వైద్యశాఖలో 1,623 పోస్టులకు నోటిఫికేషన్.. పోస్టుల వివరాలివే..!



ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి శుక్రవారం సాయంత్రం నోటిఫికేషన్ వచ్చింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆస్పత్రుల్లో 1616, ఆర్టీసీ ఆస్పత్రుల్లో 7 పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు సెప్టెంబర్ 8 నుంచి 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించనున్నారు. » 3లో

## విద్యాబాలన్‌పై అలాంటి ముద్ర.. అదెంతవరకు న్యాయం?

» 5లో




## రూ. 24తో ఐటీఆర్ ఫైలింగ్.. జియోఫైనాన్స్ బంపరాఫర్

» 4లో



## కీ రోల్‌కి సై

» 5లో



## చిన్నస్వామిలో క్రికెట్ బంద్!

» 6లో



## 25న తెలంగాణ కేబినెట్ భేటీ..

» 3లో



## సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి కన్నుమూత



- వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో తుదిశ్వాస విడిచిన సీపీఐ అగ్రనేత
- విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలతో అనుబంధం
- పార్టీలో వివిధ హోదాల్లో సేవలు.. ప్రదాన కార్యదర్శిగానూ బాధ్యతలు
- నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీ..
- సురవరం మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్, పలువురు ప్రముఖులు, పార్టీ నేతల సంతాపం

తరువాయి 2లో

## జనవరి 15కల్లా 'యాదాద్రి' జాతికి అంకితం



భూ నిర్వాసితురాలికి ఉద్యోగ నియామక పత్రం అందజేస్తున్న భట్టి, కోమటిరెడ్డి, బీఎల్ఆర్

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన
- గ్రీన్ పవర్ ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని వెల్లడి
- విద్యుత్ కేంద్రం పరిధిలో 500 మంది భూనిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత
- నాడు వై.ఎస్. ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వబట్టే నేడు గిరిజనులకు ఉద్యోగాలు వచ్చాయని వ్యాఖ్య

» 2లో

## కేసీఆర్ కు మరోసారి అనారోగ్యం



» 3లో

## కేకు తినిపించిన చేతులతోనే బాలిక ప్రాణాలు తీశాడు!



## 'స్థానిక' ఎన్నికలకు ఎలా వెళ్లాలి?



- నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కీలక భేటీలో నిర్ణయం
- పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి.. ముందుకెళ్లడంపైనా చర్చ
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఓటు చోరీ, యూరియా అంశాలపై కూడా...
- మరోమారు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం
- రాజకీయ వ్యవహారాల కమిటీతో పాటు పీసీసీ సలహా కమిటీ సమావేశం కూడా

ఈ కబురు, హైదరాబాద్: అధికార కాంగ్రెస్ పార్టీ శనివారం కీలక భేటీ నిర్వహించనుంది. స్థానిక ఎన్నికల అంశంలో నిర్ణయం తీసుకునేందుకు వీలుగా టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీతోపాటు సలహా కమిటీ సమావేశాన్ని కూడా సంయుక్తంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సాయంత్రం 5 గంటలకు గాంధీభవన్‌లో జరగనున్న ఈ కీలక సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో పార్టీపరంగా ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై నిర్ణయం తీసుకొని తమ వైఖరిని అధికారికంగా ప్రకటించనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లతోపాటు రాష్ట్ర మంత్రులు, రాజకీయ వ్యవహారాలు, సలహా కమిటీ సభ్యులు హాజరుకానున్నారు.

ఎజెండా ఇదే....!

గాంధీభవన్ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం ఐదారు కీలకాంశాలపై రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు చర్చించనున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే విషయంలో హైకోర్టు తీర్పు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి నిర్ణయం తీసుకోనున్నారు. దీనికి ముడిపడి ఉన్న బీసీల రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో పార్టీ ఎలాంటి వైఖరి తీసుకోవాలన్న దానిపై కూడా నేతలు చర్చించనున్నారు. అయితే,

తరువాయి 2లో

## వీధి కుక్కల తరలింపు వ్యవహారం..

### సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు



ఈ కబురు: వీధి కుక్కల తరలింపు వ్యవహారంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 11న ఇచ్చిన ఆదేశాలను సవరిస్తూ..

» 2లో

మొదటి పేజీ తరువాయి

# తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా



నిబంధనలు పాటించకుండా ప్రభుత్వం మీడియాకు వివరాలు వెల్లడించిందని తెలిపారు. ఈ మేరకు సెక్షన్ 8బీ, 8సీకి సంబంధించి కిరణ్ బేడీ వరెస్స్ కమిటీ ఆఫ్ ఎంక్వైరీ, స్టేట్ ఆఫ్ బిహార్ వర్సెస్ ఎల్‌కె అద్వానీ తీర్పు కాపీలను కూడా అందజేశారు. నివేదిక కాపీని తమకు అందించకుండా పదే పదే వివరాలు వెల్లడించడం ఏకపక్షం, చట్టవిరుద్ధమని.. దీని వెనుక దురుద్దేశం ఉందని.. సహజ న్యాయ సూత్రాలను సర్కార్ ఉల్లంఘించిందని పేర్కొన్నారు. జీవో 6ను రద్దు చేయాలని, కమిషన్ నివేదిక పిటిషనర్ల పరువుకు నష్టం కలిగించేదిగా ఉందని ప్రకటించాలని కోరారు..' అని హైకోర్టు తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అసెంబ్లీలో చర్చకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్న ఏజీ 'కమిషన్ సమర్పించిన నివేదికను అధ్యయనం చేయడానికి, పరిశీలనాంశాలను మంత్రిమండలికి సమర్పించడానికి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శితో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని ఏజీ తెలిపారు. తమ నివేదిక సారాంశాన్ని ఈ కమిటీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పాటు మంత్రిమండలి పరిశీలనకు సమర్పించిందని చెప్పారు.కాగా కమిషన్ నివేదికను ఆమోదించాలని, చర్చ కోసం అసెంబ్లీ ముందుంచాలని ఈ నెల 4న కేబినెట్ నిర్ణయించిందని వివరించారు. అయితే అసెంబ్లీలో చర్చకు ముందే ఏవైనా చర్యలు తీసుకునే అవకాశం ఉందా? అని గురువారం ఏజీని అడిగాం. అసెంబ్లీలో చర్చ తర్వాతే నివేదికపై తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఇచ్చిన లిఖిత పూర్వక వివరణను ఏజీ శుక్రవారం కోర్టుకు సమర్పించారు. రిపోర్టును అసెంబ్లీలో పెట్టేందుకు 6 నెలల గడువు ఉందని తెలిపారు' అని హైకోర్టు తన ఉత్తర్వుల్లో వివరించింది. స్టే, రద్దు ఉత్తర్వులివ్వని ధర్మాసనం 'నివేదికలోని అంశాలను మీడియాకు వెల్లడించడం ద్వారా ప్రభుత్వం పక్షపాత వైఖరితో వ్యవహరించిందన్నది పిటిషనర్ల ఆరోపణ. అధికారిక వెబ్‌సైట్‌లో కూడా నివేదిక ఉంచినట్లు పేర్కొన్నారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ చేపట్టే ముందు, నివేదికను మంత్రిమండలి ఆమోదించి, చర్చ కోసం అసెంబ్లీ ముందు ఉంచాలని నిర్ణయించుకున్న తర్వాత నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. నివేదికను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లయితే, దానిని తొలగించాలి. 8బీ, 8సీ కింద నోటీసులు ఇవ్వకుండా, సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి పిటిషనర్ల ప్రతిష్టను కించపరిచేలా కమిషన్ నివేదికలోని అంశాలు ఉంటే అంటే అది సరికాదు.

లాగే, అసెంబ్లీలో చర్చించిన తర్వాతే చర్యలు తీసుకుంటామని సర్కార్ చెబుతున్నందున పిటిషనర్లకు 'ముందస్తు చర్యలు' అనే భావన అవసరం లేదు. నివేదికపై స్టే ఇస్తూ, రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేయవలసిన అవసరం లేదు. కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి చట్టం వీలు కల్పిస్తుంది. అక్కడ దానిని చర్చించాలి. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, నీటిపారుదల శాఖ కార్యదర్శిని ఆదేశిస్తున్నాం. మూడు వారాలు సమయం ఇస్తున్నాం..' అని హైకోర్టు తెలిపింది. ఈ మేరకు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

మొదటి పేజీ తరువాయి

# కేసీఆర్ కు మరోసారి అనారోగ్యం



**ఈ కబురు : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి అనారోగ్యానికి గురైనట్టు సమాచారం. కేటీఆర్, హరీష్ రావుతోపాటు పలువురు కీలక నేతలు ఎర్రవెల్లి ఫామ్ హౌసుకు వెళ్లి పరామర్శించారని తెలుస్తోంది. అయితే నేడు హైకోర్టులో కాళేశ్వరం కమిషన్ నివేదికపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని ధర్మాసనం తేల్చి చెప్పింది. 600 పేజీల కాళేశ్వరం నివేదికలోని అంశాలన్నీ కేసీఆర్, హరీష్ రావుకు వ్యతిరేకంగా ఉన్నట్టు వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పీసీ ఘోష్ నివేదికను చర్చించిన అనంతరం చర్యలు తీసుకుంటామని కోర్టుకు తెలిపిన నేపథ్యంలో.. గులాబీ అధినేత మెడకు ఉచ్చు బిగిసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ క్రమంలోనే కేసీఆర్ అస్వస్థతకు గురై ఉంటారని టాక్ నడుస్తోంది. గతనెలలో కూడా గులాబీ బాస్ అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన సంగతి తెలిసిందే.**

మొదటి పేజీ తరువాయి

# స్థానిక' ఎన్నికలకు ఎలా వెళ్లాలి?



ఈ నే... పథ్యంలో సాయంత్రం 5 గంటలకు గాంధీభవన్‌లో జరగనున్న ఈ కీలక సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో పార్టీపరంగా ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై నిర్ణయం తీసుకొని తమ వైఖరిని అధికారికంగా ప్రకటించనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లతోపాటు రాష్ట్ర మంత్రులు, రాజకీయ వ్యవహారాలు, సలహా కమిటీ సభ్యులు హాజరుకానున్నారు.

ఎజెండా ఇదే....!

గాంధీభవన్ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం ఐదారు కీలకాంశాలపై రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు చర్చించనున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే విషయంలో హైకోర్టు తీర్పు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి నిర్ణయం తీసుకోనున్నారు. దీనికి ముడిపడి ఉన్న బీసీల రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో పార్టీ ఎలాంటి వైఖరి తీసుకోవాలన్న దానిపై కూడా నేతలు చర్చించనున్నారు. అయితే, బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గేది లేదని, చట్టపరంగా కల్పించలేని పక్షంలో పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ చిత్తశుద్ధిని ప్రజలకు వివరించడంతోపాటు ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు అనుసరిస్తున్న ద్వంద్వ, అస్పష్ట వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా మరోమారు అసెంబ్లీని సమావేశపర్చాలని ప్రభుత్వాన్ని కోరే అంశాన్ని కూడా చర్చించనున్నారు. అయితే, ఈ విషయంలో పీఏసీలోని అందరి సభ్యుల అభిప్రాయాలను తీసుకొని, మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు పార్టీ పరంగా నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే టీపీసీసీ నిర్ణయించింది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక, ఏఐసీసీ పిలుపు మేరకు ఓటు చోరీ అంశంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, పెండింగ్‌లో ఉన్న గ్రామ, మండల, జిల్లా పార్టీ కమిటీల నియామకం, రాష్ట్రంలో యూరియా కొరత, ప్రతిపక్ష పార్టీల వైఖరి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరగనుందని సమాచారం.

# జనవరి 15కల్లా 'యాదాద్రి' జాతికి అంకితం

ఈ కబురు, హైదరాబాద్: యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని వచ్చే ఏడాది జనవరి 15 నాటికి జాతికి అంకితం చేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికే రెండు యూనిట్లను అందుబాటులోకి తెచ్చామని.. గ్రీన్ పవర్ ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలబెడతామన్నారు. యాదాద్రి విద్యుత్ కేంద్రం పరిధిలో భూములు కోల్పోయిన 500 మందికి ప్రజాభవన్‌లో భట్టి శుక్రవారం ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదన్న దుర్ప్రచారాన్ని తిప్పికొట్టామన్నారు. 'కాంగ్రెస్ అంటేనే కరెంట్... కరెంట్ అంటేనే కాంగ్రెస్'అని వ్యాఖ్యానించారు. వాస్తవానికి యాదాద్రి పవర్ ప్లాంట్‌కు 2022 అక్టోబర్‌లోనే పర్యావరణ అనుమతులపై జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఇచ్చిందని.. అయినా గత ప్రభుత్వ పాలకులు ప్లాంట్ నిర్మాణ పనుల్లో చేసిన జాప్యం వల్ల ప్రాజెక్టుపై తీవ్ర ఆర్థిక భారం పడిందన్నారు. తాము అధికారంలోకి రాగానే తిరిగి పర్యావరణ అనుమతులు తీసుకొచ్చి నిర్మాణ పనుల్లో వేగం పెంచామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1978లోనే జపాన్ సంస్థ మిత్సుబిషి సాంకేతికతను ఉపయోగించి పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తి తీసుకొచ్చామని చెప్పారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తున్నామని భట్టి అన్నారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 51 లక్షల మంది పేదలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు అయ్యే రూ. 17 వేల కోట్ల మొత్తాన్ని విద్యుత్ సంస్థలకు ప్రభుత్వమే చెల్లిస్తోందని వివరించారు.ఆలస్యం వల్ల ఆర్థిక భారం.. ప్రతి మండలానికీ అంబులెన్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి పవర్ ప్లాంట్ పరిసర గ్రామాల్లోని వారికి విద్య, వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని భట్టి తెలిపారు. ప్రతి మండలానికీ ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సీసీ రోడ్లు, ఫ్లై ఓవర్లు నిర్మిస్తామని, భూసేకరణకు అవసరమైన నిధులను ఇస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలోనే లక్షలాది మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందాయని భట్టి గుర్తుచేశారు. వారిలో చాలా మంది భూ నిర్వాసితులు ఇప్పుడు ఉద్యోగాలు పొందారన్నారు. జెన్‌కో విధుల్లో ఉండి ప్రాణాలు కోల్పోయిన 159 మంది కుటుంబ సభ్యులకు రెండోసారి కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి, ఉన్నతాధికారులు నవీన్ మిత్తల్, హరీశ్ పాల్గొన్నారు.




# సుదర్శన్‌రెడ్డి నక్సల్స్ మద్దతుదారు

కొచ్చి, ఈ కబురు: విపక్ష కూటమి ఇండియా ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి 'నక్సలిజం మద్దతుదారు' అంటూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో ఒకప్పుడు నక్సలైట్లపై పోరాటానికి నడుంకట్టిన సల్వాజుడుంను నిషేధిస్తూ 2011లో ఆయన ఇచ్చిన తీర్పే దీనికి నిదర్శమన్నారు. సల్వాజుడుంను నిషేధించకపోతే నక్సలిజం 2020 నాటికే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయేదని చెప్పారు. కేరళకు చెందిన ప్రముఖ మీడియాసంస్థ 'మలయాళ మనోరమ' శుక్రవారం కొచిలో ఏర్పాటు చేసిన ఒక సదస్సులో మాట్లాడుతూ అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం భావజాలానికి ప్రేరేపితులైనందువల్లే సుదర్శన్‌రెడ్డి.. సల్వాజుడుంకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారన్నారు. నక్సలిజానికి మద్దతివ్వటానికి ఆయన సుప్రీంకోర్టు వంటి అత్యున్నత సంస్థను ఉపయోగించుకున్నారని ఆరోపించారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ సుదర్శన్‌రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టిందని విమర్శించారు. నక్సలిజం సమస్యతో కేరళ కూడా ఒకప్పుడు సతమతమైందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు లేవని అమిత్‌షా పేర్కొన్నారు. జైలుపాలైన ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించి తాజాగా తీసుకొచ్చిన మూడు బిల్లులను అమిత్‌షా ప్రస్తావించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ గతంలో జైలులో ఉన్నప్పటికీ సీఎం పదవికి రాజీనామా చేయని విషయాన్ని పరోక్షంగా పేర్కొంటూ.. 'జైలు నుంచే ఒక సీఎం ప్రభుత్వాన్ని నడిపించారు. అటువంటప్పుడు, ఈ బిల్లులు తీసుకురావాలా? వద్దా?' అని ప్రశ్నించారు. బిల్లులపై ప్రతిపక్షాల నిరసనను, రాజ్యాంగంలో ఇది లేదన్న వారి వాదనను ఖండించారు. 'ఇది నైతిక విలువలకు సంబంధించిన విషయం. ముఖ్యమంత్రి జైలు పాలైనప్పటికీ.. రాజీనామా చేయకుండా ఉంటారని మన రాజ్యాంగ రూపకర్తలు ఊహించి ఉండరు. అందుకనే ఇప్పుడు కొత్తగా రాజ్యాంగానికి సవరణ చేస్తున్నాం' అని అమిత్‌షా వివరించారు. 2005లో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో సల్వాజుడుం (శాంతియాత్ర అని అర్థం) అనే సాయుధ గ్రూపు ఏర్పాటైంది. కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి మహేంద్రకర్మ దీని ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. సల్వాజుడుం కింద ఆదివాసీ యువతకు సాయుధ శిక్షణ ఇచ్చి, నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో ఉపయోగించేవారు. అయితే, సల్వాజుడుం సభ్యులు ఆదివాసీలను ఊచకోత కోస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. సల్వాజుడుంను నిషేధించాలన్న పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. విచారించిన కోర్టు 2011 డిసెంబరులో సల్వాజుడుంను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.

# జైలు నుంచి పాలన కుదరదు

న్యూఢిల్లీ, ఈ కబురు: తీవ్ర నేరారోపణలతో అరెస్టయిన వ్యక్తులు జైలు నుంచి పాలన సాగించడం ఇకపై కుదరదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 30 రోజులకు పైగా జైలులో ఉన్న పీఎం, సీఎం, కేంద్ర, రాష్ట్రాల మంత్రులు 31వ రోజున ఆటోమేటిగ్గా పదవిని కోల్పోయేలా తీసుకొచ్చిన బిల్లులను ఆయన సమర్థించారు. "50 గంటల పాటు జైలు శిక్ష అనుభవించిన ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతాడు. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, మంత్రులకు ఈ నిబంధన ఎందుకు వర్తించదు? వారు జైల్లో ఉన్నా కూడా ప్రభుత్వంలో కొనసాగుతున్నారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. నాయకులే ఇలా ఉంటే... ఇక అవినీతిపై ఎలా పోరాడగలం" అని ప్రధాని ప్రశ్నించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో ఆయన శుక్రవారం పర్యటించారు. గయ జీలో విద్యుత్తు,రోడ్డు, ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, నీటి సరఫరా రంగాల్లో రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మోదీ ప్రసంగించారు. ఆర్జేడీ పాలనను లాంతరు యుగంగా అభివర్ణించారు. రాష్ట్రాన్ని అంధకారం, అశాంతి, వెనుకబాటుతనంలోకి నెట్టేశారని ఆరోపించారు. బిహార్ ప్రజలను ఓటు బ్యాంకుగానే పరిగణించి, వారి ఆకాంక్షలు, గౌరవం, అభివృద్ధిని విస్మరించారని ధ్వజమెత్తారు. ఎన్డీయే ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మూడు బిల్లులను వ్యతిరేకిస్తున్న విపక్షాలపై మోదీ విరుచుకుపడ్డారు.కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఒక్క అవినీతి కేసును కూడా ఎదుర్కోలేదని, అయితే 6065 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో వారి అవినీతికి సంబంధించిన పెద్ద చిట్టానే ఉందని ఎద్దేవా చేశారు. అందుకే ఈ బిల్లులను వారు వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని మమత ప్రభుత్వంపైనా ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి టీఎంసీని శత్రువుగా అభివర్ణించారు. మహిళలు, పేదల సంక్షేమం కోసం కేంద్రం పంపిన నిధులను పార్టీ కేడర్ కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం కోల్‌కతాలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. పశ్చిమ బెంగాల్ అభివృద్ధి చెందేవరకూ వికసిత్ భారత్ యాత్ర విజయవంతం కాదన్నారు. టీఎంసీ అధికారంలో ఉన్నంత వరకూ రాష్ట్రంలో అభివృద్ధి అనే మాట ఉండదన్నారు. అధికార దాహంతో ఉన్న టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలు అక్రమ చొరుబాట్లను ప్రోత్సహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ ప్రయోజనాలు దక్కాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. అంతకుముందు కోల్‌కతాలో మూడు కీలక మెట్రో రైల్వే స్టేషన్లు సహా రూ.5,200 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. అలాగే హౌరాకోల్‌కతా మధ్య కనెక్టివిటీని పెంచనున్న రూ.1,200కోట్లకు పైగా విలువైన 7.2కిలోమీటర్ల ఎలివేటెడ్ కోనా ఎక్స్‌ప్రెస్‌వేకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

మొదటి పేజీ తరువాయి

# సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి కన్నుమూత



ఈ కబురు, హైదరాబాద్/మహబూబ్‌నగర్/ నల్లగొండ: కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి(83) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో సుధాకర్‌రెడ్డి మరణించినట్లు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు తెలిపారు. ఆయనకు భార్య విజయలక్ష్మీ, ఇద్దరు కుమారులు ఉన్నారు. సుధాకర్‌రెడ్డి గతంలో పార్టీలో అత్యున్నత పదవి అయిన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు.నల్లగొండ నుంచి రెండు సార్లు ఎంపీగా విజయం సాధించారు. సురవరం మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఇతర నేతలు, ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా..రెండుసార్లు ఎంపీగా సుధాకర్‌రెడ్డి 1942 మార్చి 25న ప్రస్తుత నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండ్రావుపల్లిలో సురవరం వెంకట్రామ్‌రెడ్డి, ఈశ్వరమ్మ దంపతులకు జన్మించారు. అయితే ఆయన సొంతూరు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలోని కంచుపాడు. ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం కర్నూలు జిల్లాలోని ఉస్మానియా కళాశాలలో బీఏ చదివారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాలలో ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలతో అనుబంధమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.సీపీఐ అనుబంధ ఆల్ ఇండియా విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నుంచి ఆయన ప్రస్థానం మొదలైంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాలో క్రమంగా ఎదుగుతూ ప్రధాన కార్యదర్శి కూడా అయ్యారు. అంతకుముందు 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, 1970లో జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారు. 1972లో ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1971లో సీపీఐ జాతీయ కమిటీ సభ్యుడిగా.. 1974 నుంచి 1984 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1984, 1990లలో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1994లోనూ కర్నూలులోని డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డిపై పోటీ చేసి ఓడిపోయారు.అయితే 1998 (12వ లోక్‌సభ), 2004 (14 లోక్‌సభ)లో నల్లగొండ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా విజయం సాధించారు. ఈ క్రమంలో సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2007లో హైదరాబాద్‌లో జరిగిన పార్టీ జాతీయ సమావేశాల్లో ఉప ప్రధాన కార్యదర్శిగా, 2012లో పాట్నాలో జరిగిన జాతీయ సమావేశాల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత కూడా ఆయననే ప్రధాన కార్యదర్శిగా పార్టీ ఎన్నుకుంది. ఈ నేపథ్యంలో 2012 నుంచి 2019 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2004లో ఎంపీగా ఎన్నికైన తర్వాత పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ (కార్మిక) చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యుత్ చార్జీల ఆందోళనలో కీలక పాత్ర 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచగా.. దీనిపై వామపక్షాలు పెద్దయెత్తున పోరాటం నిర్వహించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఆందోళనల్లో సురవరం కీలక పాత్ర పోషించారు. ఎంపీగా పార్లమెంటులో కార్మికులు, రైతులు, కూలీలు, పేదల సమస్యలపై గళమెత్తారు. వ్యవసాయ సంక్షోభం, కార్మిక హక్కులు, ఆర్థిక విధానాలపై నిరంతరం స్వరం వినిపించారు. ప్రజలు, కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేవారు. నిరాడంబర జీవనశైలి, ఆచరణాత్మక రాజకీయ దృక్పథం ఆయన ప్రత్యేకత. దేశంలో వామపక్ష శక్తుల ఐక్యత కోసం ఎల్లప్పుడూ కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. తెలంగాణ వైతాళికుడిగా పేరుగాంచిన సురవరం ప్రతాపరెడ్డి ఈయనకు పెదనాన్న.

మహబూబ్‌నగర్‌లో జననం..నల్లగొండతో అనుబంధం

సురవరం సుధాకర్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించినా నల్లగొండతో ఆయనకు విడదీయరాని అనుబంధం ఉంది. పార్టీ కార్యక్రమాలైనా, రాజకీయాలైనా నల్లగొండ గడ్డ నుంచే క్రియాశీలంగా వ్యవహరించారు. నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొంది సేవలందించారు. ఉద్యమాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంగా అనేక వామపక్ష పోరాట కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 2024 డిసెంబర్‌లో నల్లగొండలో నిర్వహించిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగసభలో పాల్గొన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కూడా ఆయన సభలో పాల్గొని మాట్లాడారు. జాతీయ నాయకులతో కలిసి వేదికపై ప్రసంగించారు.

చిరస్మరణీయుడు సురవరం

సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. సీపీఐ పార్టీకే, తెలంగాణకు, దేశ వామపక్ష రాజకీయ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని సీపీఐ నేతలు నివాళులు అర్పించారు.

గొప్ప నాయకుడిని కోల్పోయాం: సీఎం రేవంత్

సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుధాకర్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగిన గొప్ప నాయకుడని, వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు. రెండుసార్లు ఎంపీగా గెలిచి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు.

కేసీఆర్, సీపీఐ నేతల సంతాపం

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు సురవరం మృతి పట్ల సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయనతో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ స్మరించుకున్నారు. శోకతప్తులైన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర పార్టీ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, నర్సింహ, కలవేణ శంకర్, మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు సంతాపం ప్రకటించారు.

కాంగ్రెస్ నేతల సంతాపం

సుధాకర్‌రెడ్డి మృతిపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. కమ్యూనిస్టు నాయకుడిగా దేశ రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేసిన సుధాకర్ రెడ్డి మరణం రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేర్వేరు ప్రకటనల్లో ఆకాంక్షించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు సంతాపం ప్రకటించారు.

# వీధి కుక్కల తరలింపు వ్యవహారం..

## సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు

అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. ఇప్పటి వరకు పట్టుకున్న శునకాలను మరోచోట వదిలి వేయాలని ఆదేశించింది. అదేవిధంగా రేబిస్, రెచ్చిపోయే కుక్కలను ప్రత్యేక షెల్టర్ జోన్‌లలో ఉంచాలని తెలిపింది. ఈ క్రమంలో అన్నిరాష్ట్రాల సీఎస్‌లకూ నోటీసులు జారీ చేసింది. వీధి కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసి వదిలేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వాటికి ఆహారం పెట్టొదని సుప్రీం ధర్మాసనం తీర్పును వెలువరిచింది.కాగా, దేశ రాజధాని ఢిల్లీ పరిధిలోని రీజియన్ నుంచి వీధి కుక్కలను తరలించాలంటూ ఈనెల 11న సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే.ప్రత్యేక షెల్టర్లకు తరలించి వాటి బాగోగులు చూడాలని, అవి మళ్లీ జనావాసాల్లో కనిపిస్తే సంబంధిత అధికారులపై కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించిది. రేబిస్‌తో చిన్నారులు, వృద్ధుల ప్రాణాలు పోతున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. వీధి కుక్కల తరలింపును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే అది ధర్మాసనాన్ని ధిక్కరించినట్లేనని వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలోనే సుప్రీం తీర్పుపై అభ్యంతరాల వ్యక్తమైన నేపథ్యంలో ఆ తీర్పును పున: సమీక్షిస్తామని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. వీధి కుక్కల తరలింపుపై ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన విస్తృత ధర్మాసనం ఆగస్టు 14న విచారణ ప్రారంభించగా.. నేడు తీర్పును సవరిస్తూ కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది.



## ‘భారతీయ అంతరిక్ష్ స్టేషన్’.. నమూనా విడుదల చేసిన ఇస్రో




ఈ కబురు,దిల్లీ: అంతరిక్ష రంగంలో భారత్ దూకుడు పెంచుతోంది. 2035 నాటికి సొంతగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కృతనిశ్చయంతో ఉంది. ఈ క్రమంలో ‘భారతీయ అంతరిక్ష్ స్టేషన్ (BAS)’ నమూనాను తాజాగా విడుదల చేసింది. దిల్లీలో భారత మండపంలో శుక్రవారం నుంచి రెండు రోజులపాటు జరిగే నేషనల్ స్పేస్ డే వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ వేడకల సందర్భంగా ‘బాస్’ను పరిచయం చేసింది.ప్రస్తుతం అంతరిక్షంలో రెండు స్పేస్ స్టేషన్లు ఉన్నాయి. ఒకటి ఐదు దేశాల స్పేస్ ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ISS) కాగా.. మరొకటి చైనా సొంతంగా నిర్మించుకున్న తియాంగాంగ్ స్పేస్ స్టేషన్. ఇప్పుడు భారత్ సొంతగా ఐదు మాడ్యుల్స్‌తో భారతీయ అంతరిక్ష్ స్టేషన్‌ను నిర్మించనుంది. తొలి మాడ్యుల్‌ను 2028 నాటికి నింగిలోకి పంపించడానికి ఇస్రో ప్రణాళికలు సిద్ధం చేసింది.బాస్1 మాడ్యుల్ దాదాపు 10 టన్నులు ఉండొచ్చని అంచనా. దీన్ని భూమికి 450 కి.మీ ఎత్తులో ప్రవేశపెట్టనున్నారు. ఇందులో దేశీయంగా అభివృద్ధి చేసిన ఇన్విరాన్‌మెంటల్ కంట్రోల్ అండ్ లైఫ్ సపోర్ట్ సిస్టమ్(ఈసీఎల్ఎస్ఎస్), భారత్ డాకింగ్ సిస్టమ్, భారత్ బెర్తింగ్ మెకానిజమ్, ఆటోమెటెడ్ హ్యాచ్ సిస్టమ్‌తోపాటు మరిన్ని సౌకర్యాలను కలిగి ఉంటుంది. అంతరిక్షం, ఔషధాలు, గ్రహాంతర అన్వేషణకు ఈ మాడ్యుల్ వేదిక కానుంది.

## 25న తెలంగాణ కేబినెట్ భేటీ..



ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది.

## తెలంగాణ వైద్యశాఖలో 1,623 పోస్టులకు నోటిఫికేషన్.. పోస్టుల వివరాలివే..!



తాజా నోటిఫికేషన్ ప్రకారం పోస్టుల భర్తీ పూర్తయితే తెలంగాణ వైద్య విధాన పరిషత్ లోని ఆస్పత్రుల్లో స్పెషలిస్టు డాక్టర్ల సంఖ్య పెరగనుంది. తద్వారా జిల్లా, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ వైద్యసేవలు మరింత మెరుగు కానున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ కానున్నాయని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్యశాఖలో ఇప్పటికే దాదాపు 8 వేల పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరో 7వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. వేరేగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# చైనా, భారత్‌పై కోపం.. అమెరికాలోని విదేశీయులపై ట్రంప్ కొరడా?





ఈ కబురు,అవకాశం దొరకగానే.. తనకు వ్యతిరేకంగా పనిచేసిన వారు, ప్రత్యర్థులు అందరిపైనా పగతీర్చుకోవడం యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అలవాటు. తన విధానాలను ప్రశ్నించిన మాజీ భద్రత సలహాదారు ఇంట్లో సోదాలు చేయించడం, తన మిత్రుడు జైర్ బొల్సనారోపై కేసులు పెట్టారని బ్రెజిల్‌పై అదనపు సుంకాలు వేయడం ఇవన్నీ చూస్తే ట్రంప్ మనస్తత్వం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. తను అరిస్తే తలవంచుకుపోవాలి తప్ప, ఎదురు తిరిగే ప్రయత్నమే ఎవరూ చేయకూడదనుకునే వ్యక్తి ట్రంప్ అని ఎంతోమంది అంటున్నారు. అలాంటి వ్యక్తికి చిన్న అవకాశం వస్తే చాలు.. తన ప్రత్యర్థులపై పగ తీర్చుకోవడానికి. ఫ్లోరిడాలో జరిగిన ట్రక్ యాక్సిడెంట్ అలాంటిదే. ముగ్గురు మరణించిన ఈ ప్రమాదానికి.. హర్జీందర్ సింగ్ అనే భారత సంతతి పంజాబీ కుర్రాడు కారణం. అతను 2018లో యూఎస్‌కు అక్రమంగా వచ్చాడని, కాలిఫోర్నియాలో లైసెన్స్ సంపాదించాడని ఆ తర్వాత తెలిసింది.

**కేవలం సాకు మాత్రమేనా?**

ఇది కారణంగా చూపిస్తున్న యూఎస్ సర్కారు ట్రక్ డ్రైవర్లకు కొత్తగా లైసెన్సులు ఇవ్వబోమని ప్రకటించింది. ముఖ్యంగా విదేశీ ట్రక్ డ్రైవర్లకు లెసెన్సులు ఇవ్వడం జరగదని తెలిపింది. అంతలోనే యూఎస్‌లో ఉంటున్న 5.5 కోట్ల మంది విదేశీయుల వీసాలను కూడా పరిశీలించాలని ట్రంప్ సర్కారు నిర్ణయించింది. టూరిస్టులు, స్టూడెంట్లు, వర్కర్లు, బిజినెస్ ట్రావెలర్లు.. ఇలా ఏ కారణంతో అయినా సరే యూఎస్‌కు వచ్చిన విదేశీయులను గుర్తించి, వీసా రద్దు చేసేందుకు ఆస్కారం ఉండే ఎలాంటి చర్యలైనా వీరు చేశారా? అని దర్యాప్తు చేసుందుకు అమెరికా ప్రభుత్వం సిద్ధమైంది. తమ దేశ భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని యూఎస్ చెప్తున్నప్పటికీ.. ఈ డెసిషన్ వెనుక రాజకీయ కారణాలు లేవని చెప్పడం అతిశయోక్తే అవుతుందనేది నిపుణుల వాదన.

**చైనీయులు, భారతీయులే టార్గెట్?**

ఎందుకంటే.. యూఎస్‌లో అత్యధికంగా ఉండే విదేశీ జనాభా చైనా, భారత్‌కు చెందిన వారే. ఈ రెండు దేశాల్లో చైనా అంటే యూఎస్‌కు ఎప్పటి నుంచో పడదు. ఇక భారత్‌తో ఇటీవలి కాలంలో సంబంధాలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా రష్యా చమురు కొంటున్నందుకు ట్రంప్ అదనపు సుంకాలు వేస్తే.. భారత్ బెదరకుండా రష్యాతో బంధాలను మరింత బలోపేతం చేసుకోవడం మొదలుపెట్టింది. ఇది ట్రంప్‌కు ఏమాత్రం నచ్చలేదని ఆ దేశ ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలు చూస్తేనే తెలుస్తోంది. అదే సమయంలో యూఎస్ నుంచి భారీగా సోయాబీన్స్ దిగుమతి చేసుకునే చైనా కూడా.. బ్రెజిల్ నుంచి ఎక్కువగా దిగుమతులు చేసుకోవాలని డిసైడ్ అయింది. దీంతో ఈ రెండు దేశాలను నేరుగా ఏమీ చేయలేక.. ఇలా యూఎస్‌లో ఉంటున్న ఆ దేశ ప్రజలపై అక్కసు వెళ్లగక్కేందుకు ట్రంప్ తయారైనట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# టోకెన్ల వారీగా యూరియా

**యూరియా నిల్వలు, సరఫరాపై అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల**

**యూరియాపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లతో ఫోన్‌లో మాట్లాడిన నాగేశ్వరరావు**

ఈ కబురు, హైదరాబాద్: రైతులకు టోకెన్లు జారీచేసి యూరియా సరఫరా చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. యూరియా డిమాండ్ అధికంగా ఉన్న జిల్లాలకు నిల్వలున్న జిల్లాల నుంచి తక్షణమే తరలించి రైతులకు అందుబాటులోకి తేవాలని మంత్రి సూచించారు. జిల్లాల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు, సరఫరాపై శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల కీలక సమావేశం నిర్వహించారు. ఈ విషయంలో కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ, రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలను అనుసంధానం చేసి యూరియాను పంపిణీ చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. రాష్ట్ర అవసరాల దృష్ట్యా కేంద్రం 50 వేల మెట్రిక్ టన్నులు ఈ నెలలో సరఫరా చేస్తామని చెప్పినా, 28,600 మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించి, అందులో 13,000 మెట్రిక్ టన్నులు సరఫరా చేసిందన్నారు. ఎర్ర సముద్రం నౌకాయానంలో ఇబ్బందులతో మన దేశానికి దిగుమతి కావాల్సిన యూరియా సకాలంలో అందుబాటులోకి రాకపోవడానికి తోడు, రామగుండం ఎరువుల కార్మాగారం(ఆర్ఎఫ్‌సీఎల్)లో యూరియా ఉత్పత్తి అనుకున్న స్థాయిలో లేకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్రానిదని, కానీ రాష్ట్రంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రైతుల ప్రయోజనాలకంటే రాజకీయ స్వార్థంతో విమర్శలు చేయడం, క్యూలైన్‌లో చెప్పులు పెట్టించి సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని బద్నాం చేస్తుండటంపై తుమ్మల మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొనుగోలు కేంద్రాల వద్ద క్యూ లైన్లు లేకుండా చూడాలని, టోకెన్ పద్ధతిలో స్టాక్‌ను బట్టి రైతులకు యూరియా బస్తాలు అందించాలని అధికారులకు సూచించారు.

**ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి ఆగిపోయి..**

రాష్ట్రానికి కేటాయించిన స్వదేశి యూరియాలో ఆర్ఎఫ్‌సీఎల్ లో ఉత్పత్తి ఆగిపోయి, దాదాపు 63 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయలేదని తుమ్మల చెప్పారు. ఈ 63 వేల మెట్రిక్ టన్నుల యూరి యా వెంటనే సరఫరా చేసేలా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని ఫోన్‌లో తుమ్మల కోరారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితోనూ ఫోన్‌లో మాట్లాడారు.దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఆర్ఎఫ్‌సీఎల్ లో తెలంగాణకు కేటాయించిన యూరియా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాల ని పరిశ్రమలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్‌ను తుమ్మల ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి, కోఆపరేటివ్ కమిషనర్ సురేంద్రమోహన్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



# భారత్‌లో మళ్లీ ‘టిక్‌టాక్’?

**ఐదేళ్ల తర్వాత అందుబాటులోకి వెబ్‌సైట్!**




**ఈ కబురు: ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ సేవలు భారత్‌లో మళ్లీ అందుబాటులోకి రాబోతున్నాయా? ఇప్పుడిదే చర్చ జాతీయ మీడియాలో నడుస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత తొలిసారి టిక్‌టాక్ వెబ్‌సైట్ అనేకమందికి అందుబాటులోకి రావడమే ఈ తరహా చర్చకు కారణమైంది. 2020లో సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతాపరమైన కారణాలతో చైనాకు చెందిన ఈ వీడియో మేకింగ్ ప్లాట్‌ఫామ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధించిన విషయం తెలిసిందే. అయితే, శుక్రవారం చాలా మంది యూజర్లు తమకు టిక్‌టాక్ వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే, టిక్‌టాక్ యాప్ మాత్రం ఇప్పటివరకు ప్లేస్టోర్‌లో అందుబాటులోకి రాలేదు.2020 జూన్‌లో 59 యాప్‌లు, సెప్టెంబర్‌లో మరో 118 చైనీస్ యాప్‌లపై భారత ప్రభుత్వం నిషేధం విధించి ఆ దేశ కంపెనీలకు గట్టి షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. సరిహద్దులోని గల్వాన్ వద్ద భీకర ఘర్షణ తర్వాత చైనా తీరు పట్ల దేశంలో అనేక అనుమానాలు వ్యక్తమై భారతీయుల సమాచార భద్రత, గోప్యత, దేశ సార్వభౌమత్వానికి భంగం కలుగుతోందన్న కారణాల రీత్యా టిక్‌టాక్, హెలో, పబ్‌జీ, షేరిట్, యూసీ బ్రౌజర్, బైడు మ్యాప్, క్లాష్ ఆఫ్ కింగ్స్ వంటి యాప్‌లపై భారత ప్రభుత్వం నిషేధం విధించింది. అయితే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్, చైనాలపై టారిఫ్‌లు పెంచడం, తాజాగా భారత్, చైనా మధ్య సంబంధాలు మెరుగుపడుతున్న సమయంలో ఈ తరహా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఇటీవల చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీ భారత్‌ను సందర్శించి ట్రంప్ సుంకాలకు వ్యతిరేకిస్తూ భారత్‌కు చైనా మద్దతును ప్రకటించారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవాల్‌లను కలిశారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1వరకు చైనాలో జరగనున్న షాంఘై సహకార సదస్సుకు ప్రధానిని ఆహ్వానించిన విషయం తెలిసిందే.**

# కేకు తినిపించిన చేతులతోనే బాలిక ప్రాణాలు తీశాడు!

ఈ కబురు,హైదరాబాద్: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగీత్‌నగర్‌లో సంచలనం సృష్టించిన పదేళ్ల బాలిక సహస్ర దారుణ హత్య వెనుక మిస్టరీ వీడింది. బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నేతృత్వంలో పోలీసులు 5 రోజులు శ్రమించి నిందితుడైన మైనర్ బాలుడిని అరెస్టు చేశారు. దొంగతనానికి వెళ్లిన బాలుడు.. ఈవిషయాన్ని బాలిక ఎవరికైనా చెబుతుందేమోనన్న భయంతోనే దారుణానికి ఒడిగట్టినట్టు ప్రాథమికంగా నిర్ధరించినట్టు సమాచారం. దొంగతనం చేసేందుకు వచ్చిన బాలుడు డబ్బులు తీసుకొని వెళ్తుండగా.. బాలిక చూడటం గమనించి విషయం బయటకు తెలుస్తుందని భయపడి ఉంటాడని భావిస్తున్నారు. అందుకే కత్తితో అత్యంత దారుణంగా బాలికను హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, తన వెంట తెచ్చుకున్న కత్తితో చంపేశాడా? లేక ఘటన జరిగిన ఇంట్లోని కత్తినే ఉపయోగించాడా?అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. హత్య జరిగిన ప్రాంతానికి సమీపంలో ఉన్న పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడని పోలీసులు నిర్ధరించారు. హత్య జరిగిన రోజు నుంచి అనుమానం రావడంతో స్కూల్‌కి వెళ్లిన బాలుడిని విచారించి ఈరోజు సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల జరిగిన సహస్ర పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆమెకు కేకు తినిపించాడు. కేకు తినిపించిన చేతులతోనే బాలిక ప్రాణాలు తీయడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. దొంగతనం చేసే ముందు చోరీ ఎలా చేయాలి?ఎలా బయటకు వెళ్లాలనే విషయాలను బాలుడు రాసుకున్నట్టుగా అనుమానిస్తున్న ఓ పేపర్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. దాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు వాస్తవాలు నిగ్గు తేల్చే పనిలో పడ్డారు. హత్య జరిగిన ఇంట్లో మరోసారి క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేష్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి పర్యవేక్షణలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్నారు. త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించనున్నట్టు కూకట్ పల్లి పోలీసులు తెలిపారు.

**ఏం జరిగిందంటే..**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ముక్తా క్యాసారం గ్రామానికి చెందిన కృష్ణ, రేణుక దంపతులు ఐదేళ్లుగా కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. కృష్ణ స్థానికంగా మెకానిక్ షెడ్డులో పనిచేస్తుండగా, రేణుక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్. వీరికి కుమార్తె సహస్ర(10), కుమారుడు(7) ఉన్నారు. సహస్ర బోయిన్‌పల్లిలోని కేంద్రీయ విద్యాలయంలో ఆరో తరగతి చదువుతోంది. కుమారుడు ఇంటికి సమీపంలోని బడికి వెళ్తున్నాడు. సోమవారం ఉదయం యథావిధిగా తల్లిదండ్రులు విధులకు వెళ్లగా, వారి కుమారుడు పాఠశాలకు వెళ్లాడు. క్రీడోత్సవాల నేపథ్యంలో పాఠశాలకు సెలవు ఇవ్వడంతో బాలిక ఒంటరిగా ఇంట్లో ఉంది.

**స్కూల్ నుంచి ఫోన్ రావడంతో**

తానే స్కూల్‌కు వెళ్లి తమ్ముడికి లంచ్‌బాక్సు ఇస్తానని బాలిక చెప్పడంతో తల్లి భోజనం సిద్ధం చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ‘లంచ్ బాక్సు తీసుకురాలేదేమంటూ’ స్కూల్ సిబ్బంది.. కృష్ణకు ఫోన్ చేయడంతో ఆయన హుటాహుటిన ఇంటికి వెళ్లారు. తలుపు బయట నుంచి గడియ పెట్టి ఉండటంతో తెరిచారు. కుమార్తె శరీరంపై కత్తిపోట్లతో మంచంపై విగతజీవిగా కనిపించడంతో భయభ్రాంతులకు గురై కేకలు వేశారు. ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారమిచ్చారు.

**బాలిక ఒంటి మీద 20 కత్తి గాట్లు..**

బాలిక శరీరంపై 20వరకు కత్తి గాయాలున్నాయి. మెడపైనే 10 ఉన్నాయి. పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం.. హత్య సోమవారం ఉదయం 9.3010.30 గంటల మధ్య జరిగినట్లు సమాచారం. ఆ సమయంలోనే బాలిక కేకలు వినిపించినట్లు పక్క భవనంలో నివసించేవారు పోలీసులకు సమాచారమిచ్చారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులు ఆధారాలు సేకరించారు. జాగిలం ఘటనా స్థలం నుంచి నేరుగా కిందికి వెళ్లింది. దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీలు సేకరించి.. గత ఐదు రోజులుగా అన్ని కోణాల్లో సమాచారం సేకరించిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.



# అమెరికాలో 5.5 కోట్ల మంది విదేశీయుల వీసాల పరిశీలన

ఈ కబురు:వాషింగ్టన్: అమెరికాలోని వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కారు.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అక్కడ ఉంటున్న 5.5 కోట్ల మందికి పైగా విదేశీయుల వీసా పత్రాలను సమీక్షించనున్నట్లు ప్రకటించింది. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే.. తక్షణమే వారి వీసా రద్దు చేసి అమెరికా నుంచి బహిష్కరించే ప్రక్రియను ప్రారంభిస్తామని విదేశాంగ శాఖ తెలిపింది. అమెరికాలోని వీసాదారులందరిపై నిరంతర పరిశీలన ఉంటుందని.. వీసా జారీ తర్వాత వారి ప్రవర్తనలో ఏమైనా మార్పు వచ్చిందా.. వీసా రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించారా అనేది సమీక్షిస్తామని స్పష్టం చేసింది.

**విదేశీ ట్రక్కు డ్రైవర్లకు అమెరికా వీసాల నిలిపివేత**

విదేశీ వాణిజ్య ట్రక్కు డ్రైవర్లకు వర్కర్ వీసాల జారీని అమెరికా గురువారం నుంచి నిలిపివేసింది. ఇటీవల భారత్‌కు చెందిన ఓ సిక్కు ట్రక్కు డ్రైవర్ ఫ్లోరిడా హైవేపై నిర్లక్ష్యంగా యూటర్న్ తీసుకోవడం వల్ల ముగ్గురు అమెరికన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాజకీయ వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలోనే ట్రంప్ యంత్రాంగం తాజా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో విదేశీ ట్రక్కు డ్రైవర్లకు వీసాలను నిలిపివేశారు. దీంతో వీసా గడువు ముగిసిన వారికి రెన్యూవల్ చేసే అవకాశం ఉండదు. కొత్తగా వీసాల జారీ ఉండదు కాబట్టి భారత్ సహా విదేశీ ట్రక్కు డ్రైవర్లు అమెరికాకు వచ్చే ఆస్కారం ఉండదు. ఇంతకు ముందు విదేశీ ట్రక్కు డ్రైవర్లు హెచ్2బీ వీసా వంటి తాత్కాలిక వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు.



# అనన్య పాండే హోస్ట్‌గా 'ది స్టైల్ ఎడిట్': నలుగురికే అవకాశం!

**బాలీవుడ్ నటి అనన్య పాండే న్యూఢిల్లీలో నాలుగు గంటల ఫ్యాషన్ అండ్ గ్లో-అప్ సెషన్‌ను నిర్వహించనున్నారు. 'ది స్టైల్ ఎడిట్' పేరుతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో.. సెలబ్రిటీ స్టైలిస్ట్ అమీ పటేల్, హెయిర్‌స్టైలిస్ట్ ఆంచల్ మోర్వానీ, మేకప్ ఆర్టిస్ట్ రిద్దిమా శర్మ, ఫోటోగ్రాఫర్ రాహుల్ ఝంగియాని వంటి ఆమె ప్రొఫెషనల్ బృందం ఉంటుంది. ఈ సెషన్ న్యూఢిల్లీలోని ఎయిర్‌బీఎన్‌బీ ప్రాపర్టీలో జరుగుతుంది. దీనికోసం బుకింగ్స్ 2025 ఆగస్టు 21 నుంచి ప్రారంభమయ్యాయి.**





ది స్టైల్ ఎడిట్ కార్యక్రమంలో పాల్గొనాలకునేవారు.. ఆగస్టు 21, 2025న airbnb.com/ananyaలో భారత కాలమానం ప్రకారం ఉదయం 11 గంటల తరువాత బుక్ చేసుకోవచ్చు. దీనికోసం డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే ఈ సెషన్‌కు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుంది. ఇందులో పాల్గొనేవారే.. ఢిల్లీకి రావడానికి, తిరిగి వెళ్ళడానికి అయ్యే మొత్తం ఖర్చులను భరించుకోవాల్సి ఉంటుంది.

నేను క్యూరేట్ చేసి హోస్ట్ చేసిన "అనన్యస్ స్టైల్ ఎడిట్" ద్వారా నా గ్లిట్జ్.. గ్లామర్ ప్రపంచంలోకి అతిథులను స్వాగతించడానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఒక నటిగా నా వ్యక్తిత్వంలో ఫ్యాషన్, సెల్ఫ్ ఎక్స్‌పీరియన్స్ చాలా ముఖ్యమైనవి. ఇవన్నీ అతిథులతో పంచుకోవడం చాలా ప్రత్యేకంగా ఉంటుంది. దీని కోసం నేను వేచి ఉన్నాను, అని అనన్య పాండే అన్నారు.

జెన్ జెడ్ కల్చర్ ఐకాన్‌ను అనన్య పాండేతో కలిసి పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ప్రపంచంలోని అత్యంత ఆసక్తికరమైన వ్యక్తులు హోస్ట్ చేసిన అసాధారణ అనుభవాలను దీని ద్వారా అందిస్తున్నాము. దీనికి అనన్య స్టైల్ ఎడిట్ ఒక ఉదాహరణ. ఈ సెషన్‌లో పాల్గొనేవారు మరపురాని అనుభవాలను పొందవచ్చు అని ఇండియా అండ్ ఆగ్నేయాసియా ఎయిర్‌బీఎన్‌బీ హెడ్ అమన్‌ప్రీత్ బజాజ్ అన్నారు.




## సమావేశం: ప్రముఖుల హాజరు


**హైదరాబాద్:** ది కాంపౌండ్ లైవ్‌స్టాక్ ఫీడ్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తన 58వ వార్షిక సాధారణ సమావేశం& 66వ జాతీయ సింపోజియంను 2025 ఆగస్టు 22, 23వ తేదీలలో హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో నిర్వహించనుంది.

"భారతదేశంలో పశువుల వ్యవసాయం భవిష్యత్ మార్గం" అనే ఇతివృత్తంతో రెండు జరిగే ఈ కార్యక్రమానికి చాలామంది ప్రముఖులు హాజరుకానున్నారు. భారతదేశంలోని పశువుల, పాడి, పౌల్ట్రీ, ఆక్వాకల్చర్ భవిష్యత్తుపై చర్చించనున్నారు.

ఈ కార్యక్రమానికి ముందు CLFMA ఆఫ్ ఇండియా ఛైర్మన్, దివ్య కుమార్ గులాటి మాట్లాడుతూ.. భారతదేశం పాడి పరిశ్రమల రంగం చాలా అభివృద్ధి చెందుతోంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదపడుతోంది. భవిష్యత్తులో ఇది మరింత అభివృద్ధి చెందుతుంది. బలమైన విధానాలు, మరింత శక్తివంతమైన కోల్డ్‌చైన్ మౌలిక సదుపాయాలు, వేగవంతమైన ఆవిష్కరణలతో, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఎదగడానికి సిద్ధమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ మత్స్య, పశు సంవర్ధక & పాడి పరిశ్రమ, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ బఘేల్ కూడా మాట్లాడారు.
ఏజీఎం & సింపోజియం.. భారతదేశ పశువుల, పాడి, పౌల్ట్రీ, ఆక్వాకల్చర్ రంగాల కోసం ఒక సామూహిక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడం, గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడానికి, ఉత్పాదకతను పెంచడానికి మాత్రమే కాకుండా దేశాన్ని ఒక గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# త్వరలో భారత్‌కు ఓపెన్ ఏఐ యూనిట్..!

**చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంపై దృష్టిసారించింది. దీనిలోభాగంగా భారత్ రాజధాని న్యూదిల్లీలో ఈ ఏడాది చివర్లో కార్యాలయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. భారత్‌లో చాట్‌జీపీటీ వినియోగం గణనీయంగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకొంది.**




"భారత్‌లో ఏఐకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. గ్లోబల్ ఏఐ లీడర్‌గా ఎదిగేందుకు అవసరమైన అన్ని అంశాలు భారత్‌లో ఉన్నాయి. ప్రతిభ, ప్రపంచస్థాయి డెవలపర్ సిస్టమ్, ఇండియా ఏఐ మిషన్ ద్వారా బలమైన ప్రభుత్వ మద్దతు లభిస్తోంది. భారత్‌లో తొలి ఆఫీస్‌ను ప్రారంభించి స్థానిక టీమ్‌ను ఏర్పాటుచేయడం ఆ మిషన్‌కు కట్టుబడి భారత్‌లో కృత్రిమ మేధను మరింత అదుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు మొదటి మెట్టు" ఓపెన్ ఏఐ సీఈవో శామ్‌ఆల్‌ట్‌మన్ పేర్కొన్నారు. అయితే ఈవిషయాన్ని భారత ప్రభుత్వం కూడా ధ్రువీకరించాల్సి ఉంది.

మరోవైపు ఓపెన్ ఏఐ ఇప్పటికే ఇండియాఏఐ మిషన్ భాగస్వామి అయ్యేందుకు అంగీకరించిన విషయం తెలిసిందే. దీనిలోభాగంగా ప్రభుత్వం కోసం ఏఐ వ్యవస్థల నిర్మాణం జరుగుతుంది. ఇందులో పాల్గొనడం ద్వారా భారత్‌లో తమ సేవలు మరింత మెరుగుపడతాయని ఆ సంస్థ భావిస్తోంది. ప్రస్తుతం భారత్‌లో లక్షల మంది విద్యార్థులు, ఎడ్యుకేటర్లు, ప్రొఫెషనల్స్, డెవలపర్లు దీనిని వాడుతున్నారు.

చాట్‌జీపీటీ తాజా డేటా ప్రకారం అమెరికా తర్వాత రెండో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ నిలిచింది. వీక్లీ యాక్టివ్ యూజర్ల సంఖ్య కూడా గతేడాదితో పోలిస్తే 4 రెట్లు వేగంగా పెరుగుతోంది. ఇక ఓపెన్ ఏఐ వేదికపై ఉన్న టాప్5 డెవలపర్స్ మార్కెట్‌లో భారత్ కూడా ఒకటి. ఇక చాట్‌జీపీటీలో అత్యధిక విద్యార్థులు ఉన్న దేశం కూడా ఇదే.

భారత్‌లో 'చాట్‌జీపీటీ గో' పేరుతో ఓపెన్ ఏఐ కొత్త సేవలు ప్రకటించింది. రూ.399కే ఈ ప్లాన్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపింది. మెసేజ్‌లు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్‌లోడ్‌ల సంఖ్యను భారీగా అనుమతించనుంది. ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతోపాటు యూపీఐతోనూ చెల్లింపులు చేసే సౌలభ్యాన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది.



## సరికొత్త హెచ్‌పీ గేమింగ్ ల్యాప్‌టాప్: ధర & వివరాలు

భారతదేశంలో హెచ్‌పీ ఒమెన్ 16ను లాంచ్ చేస్తూ తన గేమింగ్ ల్యాప్‌టాప్ లైనప్‌ను విస్తరించింది. ఈ లేటెస్ట్ ఏఐ గేమింగ్ ల్యాప్‌టాప్ ఎన్‌వీడియా గెఫోర్స్ 12జీబీ ఆర్‌టీఎక్స్‌తో జత చేసిన.. ఐటెల్ కోర్ అల్ట్రా లేదా ఏఎండీ రైజిన్ ఏఐ ప్రాసెసర్‌ను పొందుతుంది. దీని ప్రారంభ ధర రూ.1,29,999.
హెచ్‌పీ ఒమెన్ 16 గేమింగ్ ల్యాప్‌టాప్ ఇప్పుడు ఆన్‌లైన్ స్టోర్, హెచ్‌పీ వరల్డ్, అమెజాన్, క్రోమా, రిలయన్స్ డిజిటల్ వంటి రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంటుంది. ఇది 6 సెల్ 83 వాట్స్ బ్యాటరీ కలిగి ఫాస్ట్ ఛార్జ్‌కు సపోర్ట్ చేస్తుంది. కాబట్టి దీనిని 30 నిమిషాల్లో 50 శాతం ఛార్జ్ చేసుకోవచ్చు. ఇది ప్రత్యేకించి గేమింగ్‌కు చాలా అనుకూలంగా ఉంటుంది.

హార్డ్‌వేర్ విషయానికొస్తే.. ఈ ల్యాప్‌టాప్ 16 ఇంచెస్ క్యూహెచ్‌డీ (2560 × 1600) డిస్‌ప్లేను పొందింది. ఇది 500 నైట్స్ బ్రైట్‌నెస్‌ను పొందుతుంది. ఇది 100 శాతం 100 శాతం sRGB కలర్ కవరేజ్.. బ్లూ లైట్ ఎక్స్‌పోజర్‌ను తగ్గించడానికి ఐసేఫ్ సర్టిఫికేషన్‌ను కలిగి ఉంది. అంతే కాకుండా థర్మల్ డిజైన్‌లో టెంపెస్ట్ కూలింగ్, ఫ్యాన్ గ్యాప్‌లు, హీట్ ఫేజ్ రీడిస్ట్రిబ్యూషన్ కూడా ఇందులో ఉన్నాయి.

# రూ. 24తో ఐటీఆర్ ఫైలింగ్.. జియోఫైనాన్స్ బంపరాఫర్




**2025-26 సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడానికి సెప్టెంబర్ 15 చివరి తేదీ సమీపిస్తున్న తరుణంలో, జియోఫైనాన్స్ ఓ సరికొత్త ఆఫర్ తీసుకొచ్చింది. కేవలం రూ. 24తో ఐటీ రిటర్న్స్ దాఖలు చేయడానికి అవకాశం కల్పించింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.**
వ్యక్తిగత పన్ను చెల్లించేవారు.. ఇప్పుడు రూ.24 ప్లాన్‌తోనే ఐటీ రిటర్న్ దాఖలు చేయవచ్చు. దీనికోసం కంపెనీ జియో ఫైనాన్ యాప్ ద్వారా.. కొత్త ట్యాక్స్ ప్లానింగ్, ఫైలింగ్ ఫీచర్ వంటివి వాటిని తీసుకొచ్చింది. ట్యాక్స్ పేయర్లు.. ఈ యాప్ ద్వారా ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తే, కొన్ని మినహాయింపులు కూడా పొందవచ్చని సమాచారం.
కేవలం రూ. 24 ప్లాన్ ద్వారా అందరూ ఐటీ రిటర్న్స్ దాఖలు చేయవచ్చా? అనేది చాలామందికి తలెత్తిని ప్రశ్న. ఇది రూ. 5 లక్షల వరకు ఆదాయం.. ఒకే ఫారం16 ఉన్న జీతం పొందే వ్యక్తులకు మాత్రమే వర్తిస్తుందని జియో ఫైనాన్స్ స్పష్టం చేసింది. ఇందులో ట్యాక్స్ పేయర్ స్వయంగా ఫైలింగ్ చేయాల్సి ఉంటుంది. అయితే బిజినెస్ ఆదాయం, క్యాపిటల్ గెయిన్స్, విదేశీ పెట్టుబడులు వంటి కాంప్లెక్స్ ట్యాక్సులు ఉన్నవారికి ఈ రూ. 24ప్లాన్ పనిచేయదు. దీనికోసం నిపుణుల సహాయం తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఇలాంటి వారికోసం జియో ఫైనాన్స్ రూ. 999 ప్లాన్ అందిస్తోంది.

**ఇతర ప్లాట్‌ఫామ్‌లలో బేస్ ప్లాన్ ధరలు**
- టాక్స్2విన్: బేసిక్ ప్లాన్ రూ.49, సీఏ సహాయంతో రూ. 1,274 నుంచి రూ. 7,968
- మైట్రీటర్న్: సెల్ఫ్‌ఫైలింగ్ రూ.199, సీఏ సహాయంతో రూ.1,000 నుంచి రూ. 6,000
- టాక్స్ మేనేజర్: రూ. 500 నుంచి ప్రారంభమవుతుంది, సీఏ సహాయంతో రూ. 5,000 వరకు
- క్లియర్ టాక్స్: బేసిక్ రూ. 2,540, లక్స్ అడ్వైజరీ ప్లాన్ రూ. 25,000
- టాక్స్‌బడ్డీ (డైరెక్ట్): సెల్ఫ్‌ఫైలింగ్ రూ. 699, కాంప్లెక్స్ ఫైలింగ్స్ రూ. 2,999

**పైన పేర్కొన్న ధరలతో పోలిస్తే.. జియో ఫైనాన్స్ అందించే రూ. 24 ప్లాన్ చాలా తక్కువ అని స్పష్టమవుతుంది. అయితే ట్యాక్స్ పేయర్లు ధరను మాత్రమే చూడకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చౌక ప్లన్స్ సాధారణంగా ప్రొఫెషనల్ మార్గదర్శకత్వాన్ని అందించవు. కాబట్టి వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని.. ప్లాన్స్ ఎంచుకోవడం మంచిదని సూచిస్తున్నారు.**




# ఆదాయం ఆగిందా? క్రెడిట్ స్కోరుతో జాగ్రత్త

**క్రమం తప్పకుండా ఆదాయం వస్తున్నప్పుడు రుణ వాయిదాల చెల్లింపు సజావుగానే సాగుతుంది. ఒక్కసారి ఉద్యోగం కోల్పోవడం లేదా సంపాదన ఆగిపోయిన సందర్భంలో ఈఎంఐలు, కార్డు బిల్లులు చెల్లించడం కష్టం కావచ్చు. ఒక్క నెల వాయిదాలు ఆలస్యమైనా క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇలాంటప్పుడు ఏం జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.**

ఆదాయం ఆగినప్పుడు ముందుగా మీ రుణ బాధ్యతలను పరిశీలించండి. క్రెడిట్ స్కోరుపై అధిక ప్రభావం చూపించే వాటి చెల్లింపులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఉదాహరణకు గృహ, వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డు బిల్లులు. వీటిని ఆలస్యం చేస్తే వెంటనే క్రెడిట్ బ్యూరోలకు సమాచారం చేరుతుంది. మీ దగ్గర కొంత డబ్బు ఉంటే, వాటిని అధిక వడ్డీ రుణ వాయిదాలను చెల్లించేందుకు ఉపయోగించండి.
బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రుణగ్రహీతల కోసం మారటోరియం లేదా ఈఎంఐ తగ్గింపులాంటి వెసులుబాట్లను అందిస్తుంటాయి. మీ బ్యాంకును సంప్రదించి, మీకు ఆదాయం ఆగిపోయిన విషయాన్ని చెప్పండి. రుణాన్ని మీ ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా మార్చాలని కోరండి. దీనివల్ల మీ క్రెడిట్ స్కోరుపై ఆలస్యపు చెల్లింపుల ప్రభావం పడదు. మీ ఖాతా 'డిఫాల్ట్' కాకుండా ఉంటుంది.
ఉద్యోగం లేనప్పుడు రోజువారీ ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలపై ఆధారపడకపోవడమే మంచిది. ఇది మీ క్రెడిట్ వినియోగ నిష్పత్తిని పెంచుతుంది. మీ క్రెడిట్ పరిమితిలో 3040 శాతానికి మించి ఉపయోగించకూడదు. ఎక్కువగా ఉంటే, మీరు ఆర్థికంగా ఒత్తిడిలో ఉన్నారని రుణ సంస్థలు భావిస్తాయి. అవసరమైన వాటికి మాత్రమే ఖర్చు చేయండి. అత్యవసర నిధిని వాడుకునే ప్రయత్నం చేయండి. ఈ సమయంలో కొత్తగా క్రెడిట్ కార్డులు తీసుకోవడం మంచిది కాదు.
ఉద్యోగం కోల్పోవడం, ఆదాయం ఆగిపోవడం లాంటివన్నీ స్వల్పకాలమే. ఈ సమయంలో కాస్త అప్రమత్తంగా లేకపోతే కొన్నేళ్లుగా మీరు జాగ్రత్తగా కాపాడుకున్న స్కోరు దెబ్బతింటుంది. భవిష్యత్తులో దీన్ని తిరిగి సాధించడం అంత తేలిక కాదు. కాబట్టి, వీలైనంత వరకూ ఆర్థిక క్రమశిక్షణతో ఉండి, చెల్లింపులు ఆగకుండా చూసుకోవాలి. అప్పుడే మీ ఆర్థిక స్థితి బలపడిన తర్వాత తక్కువ వడ్డీ రేట్లతో కొత్త రుణాలు పొందడం సులభం అవుతుంది.

**రిఫండు రాలేదా?**
ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసి, రిఫండు కోసం ఎదురుచూస్తున్నారా? ఐటీఆర్‌లను ప్రాసెస్ చేసి, రింఫడును వేగంగా ఇచ్చేందుకు ఐటీ విభాగం కృషి చేస్తున్నప్పటికీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల రిఫండు ఆలస్యం అవుతోంది.
రోజుకు లక్షల్లో రిటర్నులు దాఖలు చేస్తుండటంతో రిటర్నుల ధ్రువీకరణకు జాప్యం జరుగుతోంది. ఈ ప్రభావం రిఫండుపై పడుతోంది.
పన్ను చెల్లింపుదారులు తమ సమాచారం సరిగా ఇవ్వకపోయినా రిఫండు విషయంలో ఇబ్బంది రావచ్చు. ముఖ్యంగా బ్యాంకు ఖాతా సమాచారం. కాబట్టి, మీరు ఒకసారి ఐటీఆర్‌ను తనిఖీ చేసుకోండి. చెల్లించాల్సిన పన్ను, మీరు క్లెయిం చేసిన మొత్తంలో అసమానతలు ఉన్నా.. చిక్కులు వస్తాయి. ఒకసారి ఆదాయపు పన్ను పోర్టల్‌కు వెళ్లి, మీకు ఏదైనా నోటీసు వచ్చిందా చూసుకోండి.
కేవలం రిటర్నులు దాఖలు చేసి, దాన్ని ఇవెరిఫై చేయకుండా వదిలేశారా? ఇలాంటప్పుడూ మీ ఐటీఆర్ ఆదాయపు పన్ను విభాగం పరిశీలనలోకి వెళ్లదు.
అనుమానాస్పద రిటర్నులను తనిఖీ చేసేందుకు పక్కన పెడుతుంటారు. ఇలాంటి వాటిల్లో మీ రిటర్ను ఉండే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా అధిక మొత్తంలో రిఫండుకు దరఖాస్తు చేసినప్పుడు ఇలాంటివి జరుగుతుంటాయి.



## కామెరూన్‌తో ఫస్ట్ లుక్ రిలీజ్?

**హీరో మహేశ్‌బాబు–దర్శకుడు రాజమౌళి కాంబినేషన్‌లో అంతర్జాతీయ స్థాయిలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా నెక్స్ట్ షెడ్యూల్‌ను సెప్టెంబరులో నైరోబీ, టాంజానియా, సౌత్ ఆఫ్రికా లొకేషన్స్‌లో ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. కాగా ఈ సినిమా అప్‌డేట్‌ను నవంబరులో వెల్లడిస్తామని మహేశ్‌బాబు బర్త్ డే సందర్భంగా ఈ ఆగస్టు 9న రాజమౌళి పేర్కొన్నారు. ఈ సినిమాకు 'జెన్ 63' అనే టైటిల్‌ను అనుకుంటున్నారనే వార్త ప్రచారంలో ఉంది.**



ఇక 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమా ప్రమోషన్స్ కోసం చిత్రదర్శకుడు జేమ్స్ కామెరూన్ ఇండియా వచ్చినప్పుడు ఈ 'జెన్ 63' ఫస్ట్ లుక్, ప్రమోషనల్ కంటెంట్‌ను ఆయన చేతుల మీదుగా రిలీజ్ చేస్తే గ్లోబల్ రేంజ్‌లో రీచ్ ఉంటుందని రాజమౌళి భావిస్తున్నారట. అయితే ఈ విషయంపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది.

ఇదిలా ఉంటే... 2023లో జరిగిన ఓ అంతర్జాతీయ అవార్డుల వేడుకలో భాగంగా రాజమౌళి, జేమ్స్ కామెరూన్ కలుసుకున్న సంగతి గుర్తుండే ఉంటుంది. ఆ సమయంలో 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని కామెరూన్ ప్రశంసించారు. ఇదిలా ఉంటే... జేమ్స్ కామెరూన్ డైరెక్షన్‌లోని 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చిత్రం ఈ డిసెంబరు 19న తెలుగులోనూ రిలీజ్ కానుంది.




**ఈ రోజు మెగాస్టార్ బర్త్ డే కావడంతో ఫ్యాన్స్ గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. అంతేకాకుండా చిరంజీవి సినిమాల అప్‌డేట్స్ డబుల్ ఎనర్జీతో పుట్టినరోజును ఎంజాయ్ చేస్తున్నారు. విశ్వంభరతో పాటు అనిల్ రావిపూడి- మెగాస్టార్ కాంబోలో వస్తోన్న మూవీ టైటిల్‌ను కూడా రివీల్ చేశారు. టైటిల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేస్తూ ఫ్యాన్స్‌కు బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న సినిమాకు మన శంకరవరప్రసాద్ గారు అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈవెంట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి చిరు గురించి మాట్లాడారు.**

చిరంజీవి సినిమాల్లో రౌడీ అల్లుడు, ఘరానా మొగుడు అంటే తనకు చాలా ఇష్టమన్నారు. రీ ఎంట్రీలో చిరంజీవి స్వాగ్‌ను చూపించాలకున్నట్లు తెలిపారు. చివరగా నాకు ఆ అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. మెగాస్టార్‌ను అభిమానులు ఎలా చూడాలనుకుంటున్నారో అంతకుమించి ఉంటుందని అనిల్ రావిపూడి ఆసక్తికర కామెంట్స్ చేశారు. వచ్చే ఏడాది సంక్రాంతికి మీకు డబుల్ డోస్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తానని అన్నారు.

కాగా.. ఈ చిత్రంలో చిరంజీవికి జంటగా లేడీ సూపర్‌స్టార్ నయనతార నటిస్తోంది. ఈ సినిమా భార్యాభర్తల రిలేషన్‌పై ఆధారంగా ఉంటుందని అనిల్ రావిపూడి గతంలో అన్నారు. దీనిలో 70 శాతం కామెడీ, 30 శాతం ఎమోషనల్ డ్రామా ఉంటుందన్నారు. చిరంజీవిని ఇటీవలి కాలంలో ఎవరూ చూపించని కొత్త లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. వచ్చే సంక్రాంతి కానుకగా ఈ చిత్రం విడుదల కానుంది.



## కీ రోల్‌కి సై

**విశాల్ హీరోగా రవి అరసు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో దుషారా విజయన్ కథానాయికగా నటిస్తున్నారు. సూపర్ గుడ్ ఫిల్మ్స్‌పై ఆర్‌బీ చౌదరి నిర్మిస్తున్నారు. విశాల్ కెరీర్‌లో 35వ మూవీగా రూపొందుతోన్న ఈ చిత్రంలో హీరోయిన్ అంజలి కీ రోల్‌లో నటిస్తున్న విషయాన్ని మేకర్స్ ప్రకటించారు. "అంజలి ప్రస్తుతం ఆచితూచిపాత్రలను ఎంచుకుంటున్నారు.**

**ఈ క్రమంలో విశాల్ 35 కథ నచ్చి, ఆమె ఓకే చెప్పారు. 'మద గద రాజా' చిత్రంలో అంజలి, వరలక్ష్మిలతో విశాల్ చేసిన సందడికి కాసుల వర్షం కురిసింది. మళ్లీ ఇప్పుడు విశాల్, అంజలి కాంబోలో ఈ సినిమా రాబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది" అని యూనిట్ తెలిపింది.**

## పెళ్లికి గంట ముందు ఆ గిఫ్ట్.. పెళ్లిరోజు పోస్ట్ వైరల్

టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం 'కె ర్యాంప్', 'చెన్నై లవ్ స్టోరీ' అనే సినిమాలు చేస్తున్నాడు. రీసెంట్‌గానే తండ్రిగానూ ప్రమోషన్ పొందాడు. గతేడాది ఆగస్టులో పెళ్లి జరగ్గా.. ఏడాదిలోనే తండ్రి అయిపోయాడు. ఈ క్రమంలోనే పెళ్లిరోజు రావడంతో భార్యకు విషెస్ చెబుతూ పోస్ట్ పెట్టాడు. అలానే కిరణ్ భార్య రహస్య కూడా పోస్ట్ పెట్టింది. కానీ పెళ్లి నాటి ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుంది.

కిరణ్‌రహస్య ప్రేమ వివాహం చేసుకున్నారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో వీళ్లిద్దరూ టాలీవుడ్‌కి పరిచమయ్యారు. తర్వాత కిరణ్ వరస చిత్రాల్లో నటిస్తూ గుర్తింపు తెచ్చుకోగా.. రహస్య మాత్రం నటన పక్కనబెట్టేసి ఉద్యోగం చేసుకుంది. స్నేహితులుగా మొదలైన వీళ్ల పరిచయం ప్రేమగా మారింది. కొన్నాళ్ల



పాటు రహస్యంగా ప్రేమించుకున్నారు. పెద్దల అంగీకారంతో గతేడాది ఆగస్టు 22న పెళ్లి చేసుకున్నారు. ఈ క్రమంలోనే తొలి పెళ్లిరోజు సందర్భంగా కిరణ్ భార్య రహస్య పోస్ట్ పెట్టింది. 'పెళ్లికి సరిగ్గా గంటముందు నాకు చాలా ఆందోళనగా ఉంది. నా గుండె గట్టిగా కొట్టుకుంటోంది. అప్పుడు నా దగ్గరికి వచ్చిన కిరణ్ ఈ నోట్ ఇచ్చాడు. దీంతో ప్రశాంతంగా ధైర్యంగా అనిపించింది. ఏం జరిగినా సరే ఇతడు చూసుకుంటాడులే అనిపించింది. ఇదే నాకు దక్కిన బెస్ట్ గిఫ్ట్. హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ కిరణ్ అబ్బవరం' అని రహస్య రాసుకొచ్చింది. ఈమె షేర్ చేసిన ఫొటోలు.. కిరణ్ 'నన్ను భర్తగా కోరుకున్నందుకు థ్యాంక్యూ. నా జీవితంలోకి స్వాగతం. బాగా చూసుకుంటా' అని రాసిచ్చిన నోట్ చూడొచ్చు.

## విద్యాబాలన్‌పై అలాంటి ముద్ర.. అదెంతవరకు న్యాయం?



**"సినిమా అంటే ఒక సెలబ్రేషన్. కమర్షియాలిటీ కూడా. అయితే ఈ తరహా చిత్రాలతో పాటు ఒక్కొక్కసారి మనల్ని ఆలోచింపజేసే 'పరదా'లాంటి చిత్రాలు కూడా రావాలి. 'పరదా' చాలా కొత్త కథ. నిజాయితీగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఫ్యామిలీస్‌తో కలిసి చూడాల్సిన సినిమా ఇది" అని హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అన్నారు.**

**అనుపమ సంగతులు**

అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, సంగీత, దర్శన, రాజేంద్రప్రసాద్, రాగ్ మయూర్ ఇతర కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'పరదా'. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్ అండ్ డీకే సపోర్ట్‌తో 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మించిన ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో అనుపమా పరమేశ్వరన్ చెప్పిన సంగతులు.

**కనెక్ట్ అయ్యా..**

'పరదా'లాంటి కథలు తెలుగులోనే కాదు... భారతీయ సినిమాలోనూ చాలా అరుదు. ఈ తరహా ఫ్రెష్ కాన్సెప్ట్‌తో కూడిన కథ నా దగ్గరకు రాలేదు. అందుకే దర్శకుడు ప్రవీణ్ కథ చెప్పినప్పుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. 'పరదా' ఒక బోల్డ్ అటెంప్ట్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరైనా ఒక్క సెకండ్ ఆలోచించగలిగినా అది సక్సెస్‌గా భావిస్తాను.

**సవాల్‌గా తీసుకున్నా..**

ఈ చిత్రంలో చాలావరకు నేను పరదా ధరించిన సన్నివేశాల్లోనే కనిపిస్తాను. కొన్ని సీన్స్‌లో సైలెంట్‌గానే ఉంటాను. అయితే నా పరదా వెనక నా క్యారెక్టర్ తాలూకు భావోద్వేగం కనిపిస్తుంది. నా కళ్లతో, నా బాడీ లాంగ్వేజ్, నా వాయిస్‌తో నేను నటించగలిగానని సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతుంటే చాలా ఆనందంగా ఉంది. ఓ సవాల్‌గా తీసుకుని ఈ సినిమా చేశాను. 'పరదా' చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

**కారులో కూర్చుని ఏడ్చేశా..**

నిజానికి నేను స్విచ్చాన్, స్విచ్చాఫ్ యాక్టర్‌ని. అయితే 'పరదా' మాత్రం వెంటాడింది. నా పాత్రకు ఆత్మహుతి సీక్వెన్స్ ఉంటుంది. ఆ సీన్లో వచ్చే మ్యూజిక్ అవన్నీ నన్ను కదిలించేశాయి. కారులో కూర్చుని ఏడ్చేశాను. సోషల్ మీడియాలో 'పరదా' సినిమా పురుషులకు కాస్త వ్యతిరేకంగా ఉందన్నట్లుగా ఎవరో పోస్ట్ చేశారు. అది చూసి బాధగా అనిపించింది. కానీ ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. ఏదైనా మనం చూసే దృష్టి కోణాన్ని బట్టి ఉంటుంది.

**విద్యాబాలన్‌పై ముద్ర**

ఓ హీరోయిన్ నటించిన ఫ్లాప్ అయితే ఐరన్ లెగ్ అనే ముద్ర వేస్తారు. గతంలో మోహన్‌లాల్‌గారితో విద్యాబాలన్‌గారు చేయాల్సిన సినిమా ఒకటి ఇలాంటి కారణం (ఐరన్ లెగ్) వల్లే క్యాన్సిల్ అయ్యిందట. ఆ తర్వాత విద్యాబాలన్ చేయాల్సిన తొమ్మిది సినిమాల నుంచి ఆమెను తప్పించారట. ఇది ఎంతవరకు కరెక్ట్?

**అదెందుకు పట్టించుకోరు?**

'పరదా'లో డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. 'డీజే టిల్లు 2' సినిమాలో మరో విభిన్నమైన పాత్ర చేశాను. 'డీజే టిల్లు 2'లో నేను గ్లామరస్‌గా కనిపించిన విషయాన్నే మాట్లాడుతున్నారు. కానీ, అందులో నేను గన్ పట్టుకుని, యాక్షన్ చేశాను. కాస్త నెగటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ చేశాను. ఈ అంశాలు హైలైట్ కావడం లేదు. ఏదైనా మనం ఆలోచించేదాన్ని బట్టి ఉంటుంది.




## యూనివర్సిటీ పేపర్ లీక్..

### ఆర్ నారాయణమూర్తి మూవీ ఎలా ఉందంటే?

**చిత్రం: యూనివర్సిటీ పేపర్ లీక్; నటీనటులు: ఆర్.నారాయణమూర్తి, కృష్ణేశ్వర్‌రావు, తిరుపతి నాయుడు, విజయ్ కుమార్ తదితరులు; సంగీతం, రచన, దర్శకత్వం: ఆర్.నారాయణమూర్తి; విడుదల తేదీ: 22-08-2025.**

**సమాజంలోని విప్లవ పోరాటాలకు.. బడుగు జీవుల వ్యథలకు దృశ్యరూపాలుగా నిలుస్తుంటాయి ఆర్.నారాయణమూర్తి చిత్రాలు. ఇప్పుడాయన విద్యా వ్యవస్థలోని లోపాల్ని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎత్తి చూపుతూ 'యూనివర్సిటీ పేపర్ లీక్' సినిమా తెరకెక్కించారు. దర్శకుడు త్రివిక్రమ్, నటుడు బ్రహ్మానందం ప్రశంసలు కురిపించడంతో ప్రేక్షకుల దృష్టి దీనిపై పడింది. మరి, ఈ సినిమా ఎలాంటి ప్రభావం చూపింది?**

కథేంటంటే: రామయ్య (ఆర్.నారాయణమూర్తి) ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఆయన కుమారుడు అర్జున్ (ఆర్.నారాయణమూర్తి) తండ్రిలాగే ఆదర్శ భావాలున్న వ్యక్తి. తండ్రి మాట ప్రకారం ప్రభుత్వ బడిలో చదువుకుని పోలీసు ఉద్యోగం సాధిస్తాడు. మనవడు, మనవరాలిని కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించేందుకు రామయ్య సిద్ధపడగా.. కోడలు అందుకు అడ్డు చెబుతుంది. కానీ, ఆ పిల్లలు మాత్రం తాత మాట ప్రకారం ప్రభుత్వ బడిలో చేరి చదువు కొనసాగిస్తారు. ఫైనల్ పరీక్షల్లో అర్జున్ కుమార్తె ఫెయిలవ్వడంతో కాలేజీలోనే ఆత్మహత్య చేసుకుంటుంది. అందుకు మూర్తి నాగభూషణం ప్రైవేట్ యూనివర్సిటీ చేసిన పేపర్ లీక్ కారణమని రామయ్యకు తెలుస్తుంది. ఆ యూనివర్సిటీని నడిపిస్తున్న నాగభూషణంపై విద్యార్థులతో కలిసి పోరుకు సిద్ధమవుతాడు రామయ్య. మరి ఆ ప్రయాణంలో తనకెదురైన సవాళ్లేంటి? అసలు నాగభూషణం ఎవరు? అతడికి, రామయ్యకు ఉన్న విరోధం ఏంటి? అన్నది మిగతా కథ .

**ఎలా ఉందంటే:** ఇది పూర్తిగా ఆర్.నారాయణమూర్తి మార్క్ సినిమా. టైటిల్‌ని బట్టి ఇది కేవలం పేపర్ లీక్ అనే అంశంపైనే సాగుతుందనుకుంటే పొరపాటే. ప్రాథమిక విద్య మాతృభాషతో పాటు ఆంగ్లంలోనూ ఉండాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. ప్రైవేట్ విద్య వద్దు.. ప్రభుత్వ విద్యే ముద్దు అని బలంగా నినదిస్తుంది. మనం చదువు పేరుతో వచ్చే విజయం వెనకాల పరుగులు పెడుతున్నామా? జ్ఞానం వెనకాల పరుగులు తీస్తున్నామా అన్నది సమీక్షించుకునేలా చేస్తుంది. జ్ఞానం ఇవ్వాల్సిన విద్య పిల్లల పాలిట భారంగా ఎందుకు మారుతోందన్నది కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం వాళ్ల వర్తమానాన్ని తాకట్టు పెట్టే తల్లితండ్రుల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. వాళ్లకు చెంప పెట్టులా ఉంటుంది. ఆద్యంతం విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలతోనే సాగుతుంది. అయితే ఇవన్నీ ఆలోచింపజేసేవే అయినా వాటన్నింటిని పరిష్కరించేందుకు కథానాయకుడు సాగించే పోరు.. ప్రయాణం అంత ఆసక్తికరంగా అనిపించవు. రోజూ పత్రికల్లో..టీవీల్లో చూస్తున్న విషయాల్నే సినిమా రూపంలో తెరపై మళ్లీ చూస్తున్నట్టుగా ఉంటుంది.

ఆర్.నారాయణమూర్తి పాత్రల్ని పరిచయం చేస్తూ సినిమా ప్రారంభమవుతుంది. ఆ తర్వాత నాగభూషణం పాత్రను తెరపైకి తీసుకొచ్చి.. మూర్తి ప్రైవేట్ యూనివర్సిటీని హస్తగతం చేసుకోవడాన్ని చూపించారు. విద్యా వ్యవస్థల మాటున జరుగుతున్న అక్రమాల్ని ఒక్కొక్కటిగా తెరపై చర్చిస్తూ వెళ్లారు. ఈ క్రమంలో వచ్చే ఆంగ్ల భాష ఆవశ్యకత, ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరిట జరిగే దోపిడీ తదితర అంశాలు చర్చించారు. వీటిలో కొన్ని సన్నివేశాలు మాత్రమే ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాయి. విరామానికి ముందు పేపర్ లీక్ ఘటన కారణంగా రామయ్య మనవరాలు ఆత్మహత్యకు పాల్పడటం.. దీంతో అతను నాగభూషణం విద్యాసంస్థపై తిరుగుబాటుకు సిద్ధమవడంతో కథ మలుపు తిరుగుతుంది. ద్వితీయార్ధంలో నిరుద్యోగ సమస్యను, ఉద్యోగ నోటిఫికేషన్ల వెనుక అక్రమాల్ని, ప్రభుత్వ ఉద్యోగాల ప్రశ్నపత్రాల లీకేజీలను, ప్రైవేట్ వ్యవస్థల్లోనూ రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్, ట్రంప్ అవలంభిస్తున్న విధానాల వల్ల విద్యార్థులకు కలుగుతున్న నష్టాలు ఇతివృత్తంగా ద్వితీయార్ధం సాగుతుంది.

**ఎవరెలా చేశారంటే:** తండ్రీ కొడుకుగా నారాయణమూర్తి లుక్స్ మధ్య వ్యత్యాసం కనిపించదు. తండ్రి పాత్రకే అధిక ప్రాధాన్యం. నటన ఆకట్టుకుంటుంది. దర్శకుడిగా తాను నమ్మిన సిద్ధాంతాల పరంగానే చిత్రాన్ని రూపొందించారు. చెప్పాలనుకున్న కథను నిజాయతీగా ఆవిష్కరించే ప్రయత్నం చేశారు.

**బలాలు :** + ఆర్. నారాయణ మూర్తి నటన, + ఎమోషన్

**బలహీనతలు:** స్క్రీన్‌ప్లే

**చివరిగా: ప్రైవేట్ విద్య వద్దు.. ప్రభుత్వ విద్య ముద్దు**

**గమనిక: ఈ సమీక్ష సమీక్షకుడి దృష్టికోణానికి సంబంధించింది. ఇది సమీక్షకుడి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే!**



## సారా ఎంతో కష్టపడి తన కాళ్ల మీద తాను నిలబడింది: సచిన్

తన కూతురు సారా ఎంతో కష్టపడి తన కాళ్ల మీద తాను నిలబడిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ తెందూల్కర్ ఆనందం వ్యక్తం చేశాడు. సారా ఇటీవలే ముంబయిలో పిలాటిస్ అకాడమీని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సచిన్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా శుక్రవారం పోస్ట్ పెట్టాడు. దీనిపై అభిమానులు లైక్‌ల వర్షం కురిపిస్తున్నారు. అలాగే కామెంట్లతో సచిన్, సారాకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

'సారా పిలాటిస్ స్టూడియోను తెరిచింది. దాన్ని చూడటం మా హృదయాలను ఆనందంతో నింపింది. ఆమె తన స్వయంకృషి, ఆత్మ విశ్వాసంతో ఒక్కో ఇటుకా పేర్చుతూ ఈ స్థాయికి చేరుకుంది. పోషకాహారం, ఫిట్‌నెస్ ఎప్పుడూ మన జీవితాల్లో ముఖ్యం. తనకిష్టమైన రంగంలో ఆమె తన ప్రయాణాన్ని ప్రారంభించడం నిజంగా నాకు చాలా ఆనందంగా ఉంది. సారా నీకు నా అభినందనలు' అంటూ సచిన్ భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేశాడు.

సారా ఇటీవలే ముంబయిలోని అంధేరీలో ఈ అకాడమీ ప్రారంభించిన విషయం తెలిసిందే. దుబాయికి చెందిన ఓ సంస్థ భాగస్వామ్యంతో ప్రారంభించారు. ఈ వేడుకలో సచిన్‌తోపాటు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సారా తెందూల్కర్ మోడలింగ్‌పై మక్కువతో ఇప్పటికే ఫ్యాషన్ మోడల్‌గా రాణించింది. అలాగే ఆమె సర్టిఫైడ్ న్యూట్రిషనిస్ట్ కూడా. అలాగే తన తండ్రి నడుపుతోన్న స్వచ్ఛంద సంస్థ 'సచిన్ తెందూల్కర్ ఫౌండేషన్'కు డైరెక్టర్‌గానూ వ్యవహరిస్తోంది. ఈ వేదికగా పేద పిల్లల ఆరోగ్య సంరక్షణకు పాటుపడుతోంది. విద్య, ఆటల్లో వాళ్లను ప్రోత్సహిస్తోంది. సోషల్ మీడియాలోనూ ఆమె చురుగ్గా ఉంటోంది.




## వన్డే సారథ్యం.. అలాంటి చర్చే జరగలేదు: బీసీసీఐ వర్గాలు

గత కొన్ని రోజులుగా భారత వన్డే సారథ్యం గురించి చర్చ జరుగుతోంది. రోహిత్ స్థానంలో శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం ఇస్తారనే కథనాలు ఎక్కువగా వచ్చాయి. అయితే, ఆ రూమర్లపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఓ జాతీయ మీడియాతో ప్రత్యేకంగా స్పందించారు. ప్రస్తుతం రోహిత్ శర్మ వన్డేల్లోనే జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కూ సిద్ధమవుతున్నాడు. వచ్చే వన్డే ప్రపంచకప్ వరకూ కొనసాగే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్ తర్వాతనే 'వన్డే' కెప్టెన్సీపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఇలాంటి సమయంలో దేవజిత్ సైకియా మాత్రం 'అలాంటి వార్తలు నాకూ వినిపించాయి. కానీ, దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదు' అని స్పష్టంచేశారు. దీంతో శుభ్‌మన్ గిల్‌నే సారథిగా చేయడం ఖాయమనే వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి.

**అయ్యర్ పోటీలోనే కానీ...**

వన్డే ఫార్మాట్‌లో శ్రేయస్ అయ్యర్ గణాంకాలను చూస్తే అద్భుతమే. గత వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలో అయ్యర్ భారీగానే పరుగులు చేశాడు. దీంతో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ రేసులో ముందువరుసలో ఉంటాడనేది కాదనలేని వాస్తవం. ఇటీవలే టెస్టు సారథిగా వచ్చిన శుభ్‌మన్ గిల్ కూడా వన్డే కెప్టెన్సీపై కన్నేశాడు. బీసీసీఐ వర్గాలు కూడా అతడికే మద్దతుగా నిలిచినట్లు తెలుస్తోంది.

"వన్డేల్లో గిల్ సగటు 59. ప్రస్తుతం అతడు జట్టుకు వైస్ కెప్టెన్. ఇటీవలే అతడిని టెస్టు సారథ్యం వరించింది. అందులో విజయవంతం కావడంతోపాటు కుర్రాడే కావడం గిల్‌కు కలిసొచ్చే అంశం. అయితే, ఎప్పుడు అవుతాడనేది కాలమే నిర్ణయిస్తుంది" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. శ్రేయస్ అయ్యర్ కూడా ఐపీఎల్‌లో జట్టును అద్భుతంగా నడిపిన అనుభవం కలిగిన ప్లేయర్. అతడికి అవకాశం ఇస్తే బాగుంటుందనే వారూ లేకపోలేదు.



## ఇలవేనిల్‌కు స్వర్ణ పతకం

షిమ్‌కెంట్ (కజకిస్తాన్): ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్ సీనియర్ విభాగంలో శుక్రవారం భారత్‌కు ఒక స్వర్ణం, రెండు కాంస్యాలు లభించాయి. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో తమిళనాడుకు చెందిన ఇలవేనిల్ వలారివన్ భారత్‌కు పసిడి పతకాన్ని... ఇలవేనిల్, మెహులీ ఘోష్, అనన్య నాయుడులతో కూడిన బృందం కాంస్య పతకాన్ని అందించింది. స్కీట్ మిక్స్‌డ్ విభాగంలో గనీమత్ సెఖోన్-అభయ్ సింగ్ సెఖోన్ జోడీ భారత్ ఖాతాలో కాంస్య పతకాన్ని జమ చేసింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత ఫైనల్లో 26 ఏళ్ల ఇలవేనిల్ 253.6 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచింది.

ఈ క్రమంలో ఇలవేనిల్ కొత్త ఆసియా రికార్డును నెలకొల్పింది. 2019 నుంచి అపూర్వీ చండేలా (భారత్; 252.9 పాయింట్లు) పేరిట ఉన్న ఆసియా రికార్డును ఇలవేనిల్ సవరించింది. భారత్‌కే చెందిన మెహులీ ఘోష్ 208.9 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. టీమ్ విభాగంలో ఇలవేనిల్ (630.7 పాయింట్లు), మెహులీ (630.3 పాయింట్లు), అనన్య (630 పాయింట్లు) మొత్తం 1891 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని దక్కించుకుంది.

స్కీట్ మిక్స్‌డ్ కాంస్య పతక మ్యాచ్‌లో గనీమత్-అభయ్ ద్వయం 39-37తో అబ్దుల్లా అల్‌రషీది-అఫ్రా (కువైట్) జంటపై నెగ్గింది. మరోవైపు మహిళల జూనియర్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ విభాగంలో శాంభవి, హృదయశ్రీ, ఇషాలతో కూడిన భారత జట్టు 1896.2 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. జూనియర్ స్కీట్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో హర్‌మెహర్ సింగ్-యశస్వి రాథోడ్ జోడీ కాంస్య పతకాన్ని సాధించింది.




# 'కూత' మారుతోంది

**కొత్తగా టైబ్రేకర్ షూటౌట్**
**29 నుంచి ప్రొ కబడ్డీ లీగ్**

**ముంబై:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఫార్మాట్ మారినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 29 నుంచి జరిగే 12వ సీజన్ పీకేఎల్‌ను మారిన ఫార్మాట్ ప్రకారం నిర్వహిస్తారు. మ్యాచ్‌ల్లో రసవత్తర పోటీ పెరిగేందుకు అభిమానులకు ఉత్కంఠభరితమైన అనుభూతిని పంచేందుకు ఈ మార్పులు దోహదం చేస్తాయని నిర్వాహకులు చెబుతున్నారు. కొత్తగా టైబ్రేకర్, గోల్డెన్ రెయిడ్ నిబంధనలను తీసుకొచ్చారు. గతంలో గోల్డెన్ రెయిడ్ కేవలం ప్లేఆఫ్స్‌లోనే ఉండేది. ఇప్పుడు లీగ్ ఆసాంతం కొనసాగిస్తారు. మ్యాచ్ 'టై' అయితే కొత్త టైబ్రేకర్‌తో ఫలితం కచ్చితంగా ఫలితం రానుంది.

స్కోరు సమమైన పక్షంలో ఒక్కో జట్టుకు ఫుట్‌బాల్ తరహాలో 5 రెయిడ్ షూటౌట్ అవకాశాలిస్తారు. ఇరు జట్లు ఏడుగురు చొప్పున ఆటగాళ్లను నామినేట్ చేస్తాయి. ఇందులో ఐదుగురు రెయిడ్ చేస్తారు. 'షూటౌట్' స్కోరు సమమైతే అప్పుడు గోల్డెన్ రెయిడ్ తెరపైకి వస్తుంది. ఇలాంటి మార్పులతో మ్యాచ్‌లో మరింత నాటకీయత పెరుగుతుందని, ఆటలోనూ పోటీ కూడా అభిమానుల్ని ఆకర్శిస్తుందని పీకేఎల్ నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ సీజన్‌లో లీగ్ దశలో 108 మ్యాచ్‌లుంటాయి. ఒక్కో ఫ్రాంచైజీ జట్టు 18 మ్యాచ్‌లు ఆడుతుంది.

పాత పద్ధతిలో ప్లే ఆఫ్స్ ఉంటాయి... కానీ ఇకపై పాయింట్ల పట్టికలో మొదటి 8 స్థానాల్లో నిలిచిన జట్లు ప్లేఆఫ్స్ చేరతాయి. తద్వారా టైటిల్ రేసులో 8 జట్లు పోటీలోనే ఉంటాయి. 5 నుంచి 8వ స్థానంలో నిలిచిన ఫ్రాంచైజీలు 'ప్లే-ఇన్' మ్యాచ్‌లు ఆడతాయి. గెలిచిన జట్లు ముందంజ వేస్తాయి. అలాగే 3, 4 స్థానాల జట్లు 'మినీ క్వాలిఫయర్' ఆడతాయి. ఇక్కడ గెలిచిన జట్టు ముందుకెళుతుంది. కానీ ఓడిన జట్టు నిష్క్రమించదు. ఓడిన జట్టుకు ప్లే ఆఫ్స్ చేరేందుకు మరో అవకాశముంటుంది.

ఈ ప్రక్రియలో మొత్తం మూడు ఎలిమినేటర్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక మొదటి రెండు స్థానాల్లో ఉన్న జట్లు క్వాలిఫయర్-1 ఆడతాయి. విజేత జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. ఓడిన జట్టు క్వాలిఫయర్-2 ఆడుతుంది. ఎలిమినేటర్ ఫలితాల విజేత క్వాలిఫయర్-2కు అర్హత సాధిస్తుంది. అంటే 3 నుంచి 8వ స్థానం వరకు నిలిచే ఏ జట్టయిన ఇకపై ఫైనల్‌కు చేరే అవకాశంఉందన్న మాట!

# చిన్నస్వామిలో క్రికెట్ బంద్!

**చిన్నస్వామి స్టేడియం (ఫైల్)**



**మహిళల వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌లకు దక్కని అనుమతి**
**నవీ ముంబైకి మ్యాచ్‌ల తరలింపు**

**న్యూఢిల్లీ:** వచ్చే నెలలో జరిగే మహిళల వన్డే వరల్డ్ కప్ వేదికల జాబితా నుంచి బెంగళూరును తొలగించారు. ఇక్కడ జరగాల్సిన మ్యాచ్‌లను నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియానికి తరలించారు. టోర్నీకి సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న భారత్, శ్రీలంక మధ్య చిన్నస్వామి స్టేడియంలో సెప్టెంబర్ 30న తొలి మ్యాచ్‌తో పాటు మరో నాలుగు మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే ఇక్కడ మ్యాచ్‌ల నిర్వహణకు బెంగళూరు పోలీసుల నుంచి అనుమతి పొందడంలో కర్నాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) విఫలమైంది.

ఐపీఎల్-2025లో విజేతగా నిలిచిన అనంతరం జూన్ 4న ఇక్కడ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) నిర్వహించిన సంబరాల్లో ప్రమాదవశాత్తూ 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం జరిగిన దర్యాప్తులో ఆర్‌సీబీ యాజమాన్యాన్ని, కేఎస్‌సీఏను తప్పు పట్టిన కమిటీ... చిన్నస్వామి స్టేడియం మ్యాచ్‌లు నిర్వహించేదుకు సురక్షితం కాదని తేల్చింది. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదని అధికారులు ఈ స్టేడియానికి విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేశారు.

ఇలాంటి స్థితిలో వరల్డ్ కప్ కోసం అనుమతి సాధించడం అసాధ్యంగా మారింది. తగిన జాగ్రత్తలు తీసుకుంటామని కేఎస్‌సీఏ హామీ ఇచ్చినా పోలీసులు స్పందించలేదు. ఇదే కారణంతో ఇంతకు ముందే అసోసియేషన్ తమ ఫ్రాంచైజీ టోర్నీ మహరాజా ట్రోఫీని బెంగళూరు నుంచి మైసూరుకు తరలించింది. తాజా పరిణామాలన్నీ ఐసీసీ మ్యాచ్‌ల నిర్వహణా నిబంధనలకు ప్రతికూలంగా ఉండటంతో బెంగళూరు నుంచి మ్యాచ్‌లు తరలించాల్సి వచ్చింది.

బెంగళూరులో సాధ్యం కాకపోతే తాము తిరువనంతపురంలో మ్యాచ్‌లు నిర్వహిస్తామని కేరళ సంఘం ముందుకు వచ్చినా... అక్కడి నుంచి ప్రధాన నగరాలకు తగినన్ని ఫ్లయిట్‌లు అందుబాటులో లేకపోవడంతో ఆ ఆలోచనను పక్కన పెట్టారు. డీవై పాటిల్ స్టేడియంలో సెమీఫైనల్‌తో పాటు పాక్ అర్హత సాధించకపోతే ఫైనల్‌ను కూడా నిర్వహిస్తారు. ఎనిమిది జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీకి నవీ ముంబైతో పాటు విశాఖపట్నం, గువహటి, ఇండోర్, కొలంబో ఆతిథ్యం ఇస్తాయి.

# ఆసియా కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు ప్రకటన.. తాజా మాజీ కెప్టెన్‌పై వేటు

**త్వరలో ప్రారంభం కానున్న ఆసియా కప్-2025 కోసం 16 మంది సభ్యుల బంగ్లాదేశ్ జట్టును ఇవాళ (ఆగస్ట్ 22) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా లిట్టన్ దాస్ కొనసాగగా.. తాజా మాజీ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటోపై వేటు పడింది. వికెట్‌కీపర్ బ్యాటర్ నురుల్ హసన్ మూడేళ్ల తర్వాత టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు.**




నురుల్‌తో పాటు మరో ఆటగాడు కూడా చాలా లాంగ్ గ్యాప్ తర్వాత జట్టులోకి వచ్చాడు. సైఫ్ హసన్ ఏడాదిన్నర తర్వాత జట్టులో చోటు దక్కించుకున్నాడు. సైఫ్ చివరిగా 2023 ఆసియా క్రీడల్లో ఆడాడు.
నురుల్ విషయానికొస్తే.. ఇతగాడు గత కొంతకాలంగా దేశవాలీ క్రికెట్‌లో విశేషంగా రాణిస్తున్నాడు. ఇదే అతనికి మూడేళ్ల తర్వాత జట్టులో చోటు దక్కేలా చేసింది. 31 ఏళ్ల నురుల్ ఆస్ట్రేలియాలో జరిగిన 2022 టీ20 వరల్‌డ్‌కప్‌లో చివరిసారి ఆడాడు.

ఆసియా కప్ కోసం బంగ్లా సెలెక్టర్లు నలుగురు స్టాండ్ బై ప్లేయర్లను కూడా ఎంపిక చేశారు. ఈ జాబితాలో మెహిది హసన్ మిరాజ్, సౌమ్య సర్కార్, తన్వీర్ ఇస్లాం, హసన్ మహమూద్ ఉన్నారు. వీరిలో మిరాజ్ బంగ్లాదేశ్ చివరిగా ఆడిన టీ20 జట్టులో ఉన్నప్పటికీ.. 16 మంది సభ్యుల మెయిన్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.
ఇదే జట్టు ఆసియా కప్‌కు ముందు స్వదేశంలో నెదర్లాండ్స్‌తో జరిగే 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు కూడా కొనసాగనుంది. నెదర్లాండ్స్‌తో సిరీస్ ఆగస్ట్ 30, సెప్టెంబర్ 1, 3 తేదీల్లో జరుగనుంది.

ఆసియా కప్ విషయానికొస్తే.. ఈ ఖండాంతర టోర్నీలో బంగ్లాదేశ్ ప్రయాణం సెప్టెంబర్ 11న మొదలవుతుంది. ఆ రోజు జరిగే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ హాంగ్‌కాంగ్‌తో పోటీపడుతుంది. ఈ టోర్నీలో బంగ్లాదేశ్.. హాంగ్‌కాంగ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్‌తో పాటు గ్రూప్ బిలో ఉంది. గ్రూప్‌ఏలో భారత్, పాక్, యూఏఈ, ఒమన్ జట్లు ఉన్నాయి. ఈ టోర్నీ యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది.

**ఆసియా కప్, నెదర్లాండ్స్ సిరీస్ కోసం బంగ్లాదేశ్ జట్టు: లిట్టన్ కుమార్ దాస్ (కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హొస్సేన్ ఎమోన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ అనిక్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షాక్ మహిదీ హసన్, రిషద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తంజిమ్ హసన్ సకీబ్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, షైఫ్ ఉద్దీన్**

**స్టాండ్ బై (ఆసియా కప్‌కు మాత్రమే):** సౌమ్య సర్కార్, మెహిదీ హసన్ మిరాజ్, తన్వీర్ ఇస్లాం, హసన్ మహమూద్